Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

బుధవారం, 18 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 95 | పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



తిరుమలలోని అన్నమయ్య భవనంలో కూరగాయల దాతలను అభినందించిన అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

## వరద బాధితులకు... నష్ట పరిహారం

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**అమరావతి -సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్ర నష్టం జరిగిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం చంద్రబాబు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ కి కేంద్రం ఇచ్చిన నిధులు మళ్లించారు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాం. వరదల్లో ప్రజలు నరకయాతన అనుభవించారు. దాతలు చాలా మంది ముందుకు వచ్చారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. చరిత్రలో తొలిసారి ఒక ఇంటికి రూ.25వేలు ఇస్తున్నాం. ఫస్ట్ ఫ్లోర్ లో ఉన్న వారికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందిస్తాం. 179 సచివాలయాలు, 39 వార్డుల్లోని గ్రౌండ్ ఫ్లోర్ లోని వారందరికీ రూ.25వేల సహాయం అందిస్తాం. గతంలో రూ.4వేలు మాత్రమే ఇచ్చారు. రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాల్లో ఎక్కడ ఇండ్లలోకి నీరు వచ్చినా రూ.10వేలు ఆర్తిక సహాయం అందిస్తామని తెలిపారు. నష్టపోయిన పరిశ్రమలకు టర్నోవర్ ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. నష్టపోయిన ఆటో డ్రైవర్లందరికీ రూ.10వేలు అందిస్తున్నాం. పుష్ కార్డులు ఫ్రీ కొని వారందరికీ అందజేస్తామని హామి ఇచ్చారు. 2 వీలర్స్ కి రూ.3వేలు అందజేస్తామని తెలిపారు. చేనేత కార్మికులు పూర్తిగా నష్టపోతే వారికి రూ.25వేలు ఆర్థిక సాయం అందజేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

## ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రిగా అతిషి



న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

సుష్మాస్వరాజ్, షీలా దీక్షిత్ తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రిగా పదవిచేపట్టనున్న మూడో మహిళగా 43 ఏళ్ల అతిషి చరిత్ర సృష్టించనుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా అనంతరం ఆప్ శాసనసభాపక్షం అతిషి పేరును ఏక్రగీవంగా ఆమోదించడం విశేషం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దినెలల ముందే ముఖ్యమంత్రి మార్పు చర్చనీయాంశమైంది. సిఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమె ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. మహిళా సమ్మాన్ యోజన, ఎలక్ట్రిక్ వెహికల్ 2.0 పాలసీ వంటి కీలక ప్రాజెక్టులు, పాలసీలను ఆమోదింపజేసుకోవడానికి ఆమె క్యాబినెట్ సమావేశాలను నిర్వహించాల్సి ఉంటుంది. విధానాలను రూపొందించడంలో అతిషి కీలక పాత్ర పోషించారు. 2013 మేనిఫెస్టో ముసాయిదా కమిటీలో ఆమె కీలక సభ్యురాలిగా ఉన్నారు. అతిషి గత ఏడేళ్లుగా సేంద్రియ వ్యవసాయంపై, విద్యపై దృష్టి సారించారు. ఈ అనుభవమే పార్టీలో కీలక బాధ్యతలు నిర్వర్తించేందుకు సహాయపడింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తూర్పు ఢిల్లీ నుంచి బిజెపికి చెందిన గౌతమ్ గంభీర్‌పై పోటీ చేశారు. కానీ అప్పుడు ఆమె ఓడిపోయారు. ఇక 2020లో ఆమె ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. కల్కాజీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో గత ఏడాది ఫిబ్రవరిలో ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఉన్న మనీష్ సిసోడియా అరెస్టయ్యారు. పార్టీ సంక్షోభంలో ఉన్న సమయంలో ఆమెకు కేబినెట్‌లో చోటు దక్కింది. మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఫైనాన్స్, పిడబ్ల్యుడి (స్టేట్ పబ్లిక్ వర్క్స్.

- మిగతా 2లో..

## జెత్వాని కేసులో ఎవరున్నా వదలం

### - హోంశాఖ మంత్రి అనిత



అమరావతి-సూర్య వాస్తవం

సినీనటి జెత్వాని కేసులో ప్రభుత్వం ఎవరినీ బలిచేయలేదని, బాధిత మహిళకు న్యాయం చేస్తోందని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ కేసులో ఎంత పెద్దవారు వున్నా ప్రభుత్వం వదలిపెట్టదని తెలిపారు.

- మిగతా 2లో..

## జమ్ముకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పిస్తాం

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే




**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** జమ్ముకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హెూదా కల్పిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ వాగ్దానం చేసిన ఏడు హామీల స్క్రీన్‌షాట్‌లను ట్యాగ్ చేస్తూ.. లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ కల్పించడం ద్వారా యువతకు కొత్త శక్తిని ఇస్తుందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జమ్ము కాశ్మీర్ హక్కులకు కాంగ్రెస్ హామీ ఇస్తుందని, జెకె పూర్తిస్థాయి రాష్ట్ర హెూదాను తిరిగి కల్పిస్తామని పోస్ట్‌లో పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లో సుదీర్ఘమైన చీకటి ముగిసిందని, మనకోసం కొత్త ఉదయం వేచి వుందని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో పరిస్థితుల మార్పు కోసం అధికారం చేతులు మారనుందని అన్నారు. జెకె గాయాలను కాంగ్రెస్ మాన్పుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం తొలిదశ ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశలో 24 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలను నిర్వహించనున్నారు. జమ్మూ కాశ్మీర్‌లో పదేళ్ల తరువాత జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన తరువాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25న, అక్టోబర్ 1న మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు జరగనుంది.

## 100 రోజుల్లోగా రహదారుల మరమ్మతులు

### ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్



అమరావతి-సూర్య వాస్తవం

రాష్ట్రంలోని రహదారుల మరమ్మతులను వంద రోజుల్లోగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో విద్య, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, రహదారులు, భవనాలు, పౌర సరఫరాలు తదితర శాఖలకు సంబంధించి 100 కార్యాచరణ ప్రణాళిక అమలుపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. రహదారులు-భవనాల శాఖ వంద రోజుల కార్యాచరణలో ప్రధానంగా రహదారుల మరమ్మతులపై దృష్టి సారించాలని నీరబ్ ఆదేశించారు. రాష్ట్ర రహదారులన్నిటినీ గుంతలు లేనివిగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు సంబంధించిన నిధల మంజూరుకు చర్యలు తీసుకుంటా మన్నారు. అవసరమైతే డ్రోన్ల వినియోగించడం వంటి ఆధునిక సాంకేతికతను కూడా విరివిగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. మరమ్మతులు పూర్తి అయిన తర్వాత సంబంధిత ఎఇ, డిఇఇ, ఇఇ, ఎస్ఇల నుండి తమ ప్రాంతంలోని రహదారుల్లో

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# అధికారులకు అచ్చెన్నాయుడు స్వీట్ వార్నింగ్

**శ్రీకాకుళం-సూర్య వాస్తవం:** టెక్కలి నియోజకవర్గంలో మంత్రి అచ్చెన్నాయుడు పలు ప్రభుత్వ కార్యాలయాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. సిబ్బందిపై ఆరా తీశారు. మొదటిసారిగా క్షమించి వదిలేస్తున్నాను.. ప్రజలు ఎవరైనా సరే ఇబ్బందులు పడ్డారని తన దృష్టికి వస్తే మాత్రం క్షమించేది లేదన్నారు. గత ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం కాదు.. ప్రజల కోసం మాత్రమే పని చేస్తుందన్నారు. ఏ అధికారైనా సరే ఆఫీస్ పనులు నిమిత్తం బయటకు వెళితే పరవాలేదు, వ్యక్తిగత పనులకు మాత్రం ఊరకనే వెళ్తే మాత్రం తాను రంగంలో దిగవలసి వస్తుందని హెచ్చరించారు. ఇప్పుడైతే అచ్చెన్నాయుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పరిగెత్తారు, ఇక అధికారులు పరుగులు పరుగున అక్కడికి చేరుకొని.. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యలపై ఆయనకు వివరించారు. ఇక మీరు ఏం చేస్తారో నాకు తెలియదు, ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో వెంటనే దాన్ని పరిష్కరించాలంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చి వెళ్లారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల విశ్వాసం పెంచేలా సేవలు అందించాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు అన్నారు. మంత్రి తన పర్యటనలో భాగంగా టెక్కలి ప్రభుత్వ అసువత్రి వద్ద నూతన మార్చురీ రూమ్, వేస్టేజ్ స్టోర్రూమ్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్కు, ఇంజనీరింగ్ భాగం అధికారులకు, కాంట్రాక్టర్లకు సోమవారం నుంచి పనులు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏపీ ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎక్కడా రాజీపడకుండా వైద్య రంగానికి ప్రభుత్వం తగిన సహ కారం అందిస్తున్నట్టు చెప్పారు. ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలు నిర్వహిస్తూ పేదలు అందించే వైద్యసేవలపై నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. వైద్యులు తమ విధులను మరింత బాధ్య తతో నిర్వహించాలని, చిన్న పాటి నిర్లక్ష్యం ఖరీదు ప్రాణం కాకూడదని సూచించారు. రోగులను నవ్వుతూ పలకరించాలన్నారు. కోవిడ్19 సమయంలో మంచి సేవలు అందించినందుకు అభినందిస్తూనే, వైద్యులు తమ బాధ్యతను మరవకుండా మరింతగా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. విధుల్లో ఉదాసీనత ఉండకూడదని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ పని చేయకపోవడం, రోగులు ఇబ్బందులు పడు తున్నట్లు తెలిసిందని దానిపై ఆసుపత్రి సూపరింటెండెంటును మంత్రి అచ్చెన్నాయుడు వివరణ కోరగా వర్క్ లోడ్ వల్ల సుమారు 20 నిమిషాల పాటు పని చేయలేదని తెలుపగా.. మంత్రి తక్షణం స్పందించి భవిష్యత్తులో ఇటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వం ఆసుపత్రికి పక్కనే ఉన్న మత్స్య శాఖ కార్యాలయం దారిలో గోశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి సరిహద్దులు వెయ్యాలన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి శూన్యమని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి ఎక్కడా కానరాలేదని, రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసి ఐదేళ్లపాటు బీమాను కూడా చెల్లించని ప్రభుత్వం అని అచ్చె న్నాయుడు అన్నారు. మంత్రి తన పర్యటనలో భాగంగా టెక్కలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంటి పన్నులు, తాగునీటి సమస్యల పరిష్కారం, పశువుల సంచారం లేకుండా చర్యలు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, పారిశుధ్య కార్మికుల సమస్యలు తదితర అంశాలపై ఆరాతీసి సంబంధిత అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఇంటి పన్నును సకాలంలో వసూలు చేయా లని సూచించారు. సిబ్బంది సక్రమంగా పనిచేయాలని, అసెస్మెంట్ లేనివారు తక్షణమే వేయించుకోవాలని హితవు పలికారు. టెక్కలి పట్టణం అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలని అన్నారు. త్వరలో సులభ కాంప్లెక్స్ కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. సి.ఎస్.ఆర్ నిధుల నుంచి నిర్మాణం చేపడతామని అన్నారు. బాధ్యతగా పనిచేస్తే మన లక్ష్యానికి చేరుకుంటామని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవన్నారు.

# హ్యాట్రిక్‌పై కమలం గురి

**ఛండీఘడ్-సూర్య వాస్తవం**

హర్యానాలో ఎన్నికలకు ఇంకా పెద్దగా సమయం లేదు. అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను దాదాపుగా ప్రకటించేసి ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అగ్రనేతలు కూడా హర్యానాలో పర్యటిస్తూ తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మ్యానిఫేస్టో బలంగా జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ప్రధానంగా హర్యానాలో ఈసారి కాంగ్రెస్, బీజేపీల మధ్య పోటీ నెలకొని ఉందని చెప్పకతప్పదు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా అధికారంలోకి వచ్చేటంత సీట్లు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ రెట్టించిన ఉత్సాహంతో ప్రచారంలో పాల్గొంటుంది. నేటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తి కానుంది. హ్యాట్రిక్ విజయం కోసం... వచ్చే నెల 1వ తేదీన హర్యానా శాసనసభకు ఎన్నికలు జరుగుతాయి. అక్టోబరు 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా, ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. వరసగా రెండు విడతలుగా అధికారంలోకి వచ్చిన బీజేపీ ఈసారి హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుకుంటుంది. అందుకోసం ప్రజలను ఆకట్టుకునే విధంగా మ్యానిఫేస్టోను రూపొందించింది. డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతూ ప్రజల్లోకి చొచ్చుకెళు తుంది. అదే సమయంలో బీజేపీ కేంద్ర నాయకత్వం మాత్రం తమకు అధికారాన్ని అప్పగిస్తే నాయబ్ సింగ్ సైనీని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించింది. ఇలా బీజేపీ అనేక వ్యూహాలతో హర్యానా ఎన్నికలకు వెళుతుంది. కాంగ్రెస్ నమ్మకం ఇదే... కాంగ్రెస్ కూడా హర్యానా ఎన్నికలపై గంపెడు ఆశలు పెట్టుకుంది. ఈసారి కేంద్ర ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత తమ విజయానికి కారణమవుతుందని గట్టిగా కాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తుంది. సీనియర్ నేతలను పరిశీలకులుగా దింపడమే కాకుండా అగ్రశ్రేణి నేతలు తమ పార్టీ తరుపున ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పదేళ్ల కమలనాథుల పాలన నుంచి ప్రజలు విముక్తి కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పడమే మార్గమని ప్రధానంగా ప్రచారంలో పేర్కొంటుంది. ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెబుతుంది. ప్రధానంగా రైతులను కేంద్రప్రభుత్వం ముఖ్యపెట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈసారి వారు తమ వైపు మొగ్గు చూపుతారని విశ్వసిస్తుంది. ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున కూడా అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీల మధ్యనే ఉందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. మరి ఎవరిది గెలుపు అన్నది మాత్రం అక్టోబరు 4వ తేదీ వరకూ వేచి చూడాల్సిందే.

**హోరా హోరీ ప్రచారంలో పార్టీలు**

హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంఇ. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. దీంతో ప్రచారంలో అన్నిపార్టీలు నిమగ్నమయ్యాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నాయి. బీజేపీ ఇప్పటికే జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించిన మేనిఫెస్టోను ప్రకటించింది. ఇక ఇప్పటికే అధికారంలో ఉన్న హర్యానాను నిలబెట్టుకునేందుకు యత్నిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ కూడా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల జోష్‌తో ఇటు హర్యానాలో, అటు జమ్మూ కశ్మీర్‌లో పాగా వేయాలని చూస్తోంది. ఈ క్రమంలోనే హరియానా ఎన్నికల కోసం ప్రత్యేకంగా ముగ్గురు సీనియర్ నేతలను పరిశీలకులుగా నియమించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులుగా ఏఐసీసీ నియమించిన వారిలో రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, పార్టీ సీనియర్ నాయకులు అజయ్ మాకెన్, పర్తాప్ సింగ్ బజ్వాలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నియమించారు. హరియానాలో ఆప్‌తో పొత్తు కోసం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. దీంతో 90 స్థానాలు ఉన్న హర్యానాలో 89 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టింది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(మార్క్సిస్ట్)కు ఒక స్థానం కేటాయించింది. ఇదిలా ఉంటే.. హర్యానాలో అధికార బీజేపీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. రాష్ట్రంలో పదేళ్లుగా బీజేపీ అధికారంలో ఉంది. రెండ పర్యాయాలు విజయం సాధించింది. అయితే ఈసారి బీజేపీకి కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. నాలుగు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 10 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ చెరో ఐదు గెలిచాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కూడా గెలుపుపై ధీమాగా ఉంది. అయితే బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు ప్రస్తుతం ఆప్ కూడా పోటీలో ఉంది. దీంతో త్రిముఖ పోరులో తమకే లాభం కలుగుతుందని బీజేపీ భావిస్తోంది. ఇదిలా ఉంటే.. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5న నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఎన్నికల బరిలో వివిధ పార్టీల తరఫున 1,561 మంది నామినేషన్లు వేశారు. స్వతంత్ర అభ్యర్థులతో కలిసి 1,747 మంది నామినేషన్లు వేశారు.

## ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రిగా అతిషి

(మొదటి పేజీ తరువాయి)

డిపార్ట్‌మెంట్), విద్యుత్ సహా పలు కీలక శాఖలకు మంత్రిగా ఉన్నారు. మనీష్ సోసిడియా, అరవింద్ కేజ్రీవాల్ జైళ్లకు వెళ్లిన సమయంలో అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించారు. శక్తివంతమైన నాయకురాలిగా ఈ సమయంలోనే ఆమె ఎదిగారు. ఆప్ రాజ్యసభ ఎంపి స్వాతి మాలివాల్, అరవింద్ కేజ్రీవాల్ అనుచరుడు బిభవ్‌కుమార్‌పై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో ప్రతిపక్షపార్టీలు ఆప్ పార్టీని తీవ్రంగా విమర్శించినా ఆ విమర్శలను ఆమె ధీటుగానే ఎదుర్కొన్నారు. వేసవిలో ఢిల్లీలో నీటి సంక్షోభంతో ప్రజలు అల్లాడిపోయారు. ఆ సమయంలో ఆమె పొరుగు రాష్ట్రమైన హర్యానా నుంచి నీటిని తెప్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. కేంద్రం పట్టించుకోకపోవడంతో ఆమె ఢిల్లీ ప్రజల కోసం నిరాహారదీక్ష చేపట్టారు. సాహసోపేతమైన ఈ చర్యతో కేజ్రీవాల్ స్థానాన్ని ఆమె భర్తీ చేశారు. ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయలను మెరుగుపరచడం, విద్యాహక్కు చట్టం కింద స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయడం, ప్రైవేటు స్కూల్‌లో ఫీజులను అధికంగా పెంచకుండా నిరోధించేందుకు నిబంధనలను పటిష్టం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. అతిషి 2022లో న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో 'పట్టణ పాలనకు ఢిల్లీని ప్రపంచ నమూనా హైలెట్ చేస్తూ ప్రసంగించారు. ఢిల్లీ యూనివర్సిపటీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజ్ నుండి చరిత్రలో బ్యాచిలర్ డిగ్రీని అందుకున్నారు. అలాగే ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుండి చరిత్రలో పోస్టుగ్రాడ్యుయేట్ చేశారు. ఈమె తల్లిదండ్రులు విజరు సింగ్, త్రిప్తా వాహి. వీరిద్దరూ ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు.

## జెత్వాని కేసులో ఎవరున్నా వదలం

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జెత్వాని కేసులో దర్యాప్తు వేగంగా జరుగుతోందన్నారు. దర్యాప్తులో తేలిన ఆధారాలు పరిశీలించాకే ముగ్గురు ఐపిఎస్‌లపై చర్యలు తీసుకున్నామన్నారు. కాగా ప్రకాశం బ్యారేజ్‌పైకి కుట్రపూరితంగానే బోట్లను వదిలినట్టు కనిపిస్తోందన్నారు. దీనిద్వారా బ్యారేజీ ధ్వంసానికి కుట్ర చేశారని ఆరోపించారు. ఈ కేసును కూడా సమగ్రంగా విచారణ చేస్తున్నామని తెలిపారు.

## 100 రోజుల్లోగా రహదారుల మరమ్మతులు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడా గుంతలు లేవన్న ధ్రువీకరణ పత్రాలను తీసుకోవాలని ఆయన నిర్దేశించారు. రహదారులు -భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**విద్యా సంస్థలకు రేటింగ్**

విద్య, ఉన్నత విద్యా శాఖలకు సంబంధించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద మధ్యాహ్న భోజన పథకం, ఎకడమిక్ క్యాలెండర్, నైపుణ్య శిక్షణ, విద్యా సంస్థలకు రేటింగ్ ప్రక్రియ, పరిశ్రమలతో విద్యా సంస్థల అనుసంధానం వంటి అంశాలపై ప్రధానంగా సమీక్షించారు. పురపాలక శాఖపై సమీక్షలో అన్న క్యాంటీన్ల ప్రారంభాలపై చర్చించారు. రాష్ట్రంలో 100 రోజుల్లో 1.25 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు గృహ నిర్మాణ శాఖపై జరిపిన సమీక్షలో ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజరు జైన్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్, సెర్ప్ సిఇఓ వీరపాండ్యన్, ఎంఎయుడి జాయింట్ సెక్రటరీ రామ్ మోహన్ పాల్గొన్నారు.

## కూరగాయల దాతలను అభినందించిన అదనపు ఈవో

**తిరుమల-సూర్య వాస్తవం:** గత రెండు దశాబ్దాలుగా టీటీడీ అన్నప్రసాదం కార్యకలాపాలకు వివిధ రాష్ట్రాల నుండి పంపుతున్న కూరగాయల దాతల అపారమైన సహకారాన్ని కొనియాడుతూ, లక్షలాది మందికి అన్నప్రసాదాన్ని మరింత రుచికరమైన రీతిలో అందించడానికి మరిన్ని రకాల కూరగాయలను పంపాలని అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి వారిని కోరారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం టీటీడీ అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో కూరగాయల దాతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ, ఏడాది పొడవునా తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు పరిశుభ్రమైన రీతిలో రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడమే టీటీడీ నినాదమని అన్నారు. అన్నప్రసాదాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో భుజించే ఆఖరి భక్తునికి కూడా అందేలా మరిన్ని రకాల కూరగాయలను విరివిగా అందించాలని దాతలను కోరారు. అందుకు దాతలు తాము ఎల్లప్పుడూ అందుకు సంసిద్ధంగా ఉన్నామని ముక్త కంఠంతో తెలిపారు. అంతకుముందు, ప్రత్యేక క్యాటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి 2004లో ప్రారంభించిన కూరగాయల విరాళం గత 20 ఏళ్లలో సాధించిన ప్రగతిని గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం అదనపు ఈవో కోయింబేడు, తిరుప్పూర్, నామక్కల్, చిక్కబల్లాపూర్, విజయవాడ, పలమనేరు, హైదరాబాద్, తిరుపతికి చెందిన 24 మంది కూరగాయల దాతలను సన్మానించారు.

## మద్యం పాలసీలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

**అమరావతి-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో అక్టోబర్ 1 నుండి అమలులోకి వచ్చే నూతన మద్యం పాలసీలో 10శాతం షాపులను కల్లుగీత కార్మికులకు రిజర్వేషన్‌ను పెట్టినట్లు రాష్ట్ర ఎక్సయిజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మద్యంపాలసీని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రుల సబ్‌కమిటి సమావేశం అయ్యింది. ఈ సందర్భంగా మద్యం విధానంపై క్షేత్రస్థాయిలో వివిధ సంఘాలు, అధికారుల నివేదికలపై వచ్చిన అంశాలపై చర్చించారు. అనంతరం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో కొల్లు రవీంద్ర మంత్రులు నాదేండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం మద్యపాన నిషేదం పేరుతో విచ్చలవిడిగా నాసిరకం మద్యాన్ని ప్రోత్సహించి ప్రజారోగ్యాన్ని నాశనం చేసిందన్నారు. విపరీతంగా రేట్లు పెంచి ఆ ఆదాయం రాష్ట్ర ఖజానాకు కాకుండా ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి వెళ్లేలా చేసిందన్నారు. మంత్రివర్గ ఉపసంఘం అన్ని అంశాలను అధ్యయనం చేసి మెరుగైన విధానానికి ప్రణాళికను తయారు చేసి క్యాబినెట్ ముందు వుంచుతున్నామని తెలిపారు. బుధవారం జరిగే క్యాబినెట్‌లో ఈ మేరకు తీర్మానం చేయనున్నామని తెలిపారు. గత పాలకులు జే బ్రాండ్ మద్యం అమ్మకాలను పెంచుకునేందుకు మల్టీ నేషనల్ బ్రాండ్లు రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. దౌర్జన్యంతో రాష్ట్రంలో వున్న డిస్టిలరీలన్నింటిని వైసిపి నాయకుడు కబ్జాచేశారని విమర్శించారు. తప్పుడు విధానాలతో రాష్ట్రం కూడా ఆర్థికంగా నష్టపోయిందన్నారు. భవిష్యత్తులో వచ్చే ఆదాయంపై కూడా అప్పులు తెచ్చారన్నారు. ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఓ ప్రత్యేక బ్రాండ్‌ను తీసుకొస్తున్నామని అన్నారు. టూరిజం పాలసీలో 3, 4 నక్షత్రాల హౌటళ్లలో అధికంగా వసూలు చేస్తున్నారనే రోపణలు వచ్చాయన్నారు. వాటిని ఎక్సైజ్, టూరిజం డిపార్టమెంట్‌లు కలిసి కుర్చోని సరిచేయనున్నామని తెలిపారు. జనాభా ఎక్కువగా ఉన్న సిటీలలో స్మార్ట్ స్టోర్‌ల ద్వారా మద్యం అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. మద్యం షాపులను జిల్లా స్థాయి కమిటీలు సిండికేట్ కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాయన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే గత ప్రభుత్వం విచిత్రంగా ధరలు పెంచుకుంటూ పోయారన్నారు. ఒకే రోజు రెండు జీవోలు 128, 129 లు తెచ్చి ఉదయం ఉన్న రేటును మార్చుతూ సాయంత్రం మరో జీవో ఇచ్చారన్నారు. మద్యానికిబానిసలు అయ్యేవారికి డీ అడిక్షన్ సెంట్లర్లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ప్రభుత్వమే మద్యం అమ్మితే వినియోగం తగ్గిపోతుంది అన్నారని ఆచరణలో పెరిగిందన్నారు. 2019-24 మధ్య ప్రజల ఆరోగ్యం మద్యం వల్ల ఎంతో దెబ్బతిందన్నారు. కాలేయ సంబంధిత వ్యాదులు, కిడ్నీ సంబంధిత వ్యాదులు 2019-24 మధ్య భారీగా పెరిగిపోయాయన్నారు. మద్యం లేకపోతే గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని పాలసీలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.

సూర్య వాస్తవం

## సంపాదకీయం

# ఇక మావోయిస్టులు చరిత్రేనా..!

మావోయిస్టులను అంతం చేస్తాం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అయితే తమను అరికట్టేందుకు చేపట్టిన ఆపరేషన్ కగార్ ను అడ్డుకుంటామని మావోయిస్టులు అంటున్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వానికి అంతర్గత భద్రత విషయంలో కంట్లో నలుసుగా మారింది మావోయిస్టు పార్టీ. దేశ అభివృద్ధికి మావోలు ఆటంకం అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంటే, దేశ సంపదను ప్రజలకు పంచకుండా గంప గుత్తగా ఒకరిద్దరు పెట్టుబడి దారుల చేతుల్లో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని మావోయిస్టు పార్టీ ఆరోపిస్తుంది. 2026 నాటికి మావోయిస్టు పార్టీని దేశంలో అంతం చేయడమే మా లక్ష్యం అని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు ప్రకటిస్తే, మీ ఆపరేషన్ కగార్ ను అడ్డుకుని తీరడమే మా పంతం అని మావోయిస్టులు ప్రకటిస్తున్నారు. మహరాష్ట్ర, చత్తీస్ ఘడ్, ఆంధ్ర – ఒరిస్సా బోర్డర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో అంటే మావోయిస్టుల ప్రభావ ప్రాంతాల్లో ఓ యుద్ధమే జరుగుతుందని చెప్పాలి. నిత్యం తుపాకి చప్పుళ్లతో, మందు పాతర పేళ్లుళ్లతో అటవీ గ్రామాలు చిగురుటాకుల్లో వణికిపోతున్నాయి. పచ్చటి అడవిలో వెచ్చటి నెత్తురు వర్షం కురుస్తోంది. ఇంతటి భీతావాహ పరిస్థితులు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నెలకొంది. ఇదంతా ఎందుకంటే ఈ నెల 21వ తేదీ నుండి అక్టోబర్ 20వ తేదీ వరకు పార్టీ సంస్థాపక వార్షికోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీకి, పార్టీ శ్రేణులకు, మావోయిస్టు సానుభూతిపరులకు పిలుపునిచ్చింది. ఇరవై ఏళ్లలో మావోయిస్టు పార్టీ అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంది. దాడులు –ప్రతి దాడుల మధ్య నలిగిపోయింది. అత్యంత కఠినమైన పరిస్థితులను క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంది. సేఫ్ జోన్లు అనుకున్న చోట రక్తం ఏరులై పారింది. పట్టణ ప్రాంతాల్లో షెల్టర్ ఇచ్చే వారు, పార్టీకి ఫండింగ్ చేసే వారు కరువయ్యారు. కోవర్ట్ ఆపరేషన్లు ఎదుర్కొంది. కీలమైన ముఖ్య నాయకులను పార్టీ కోల్పోయింది. గడచిన 20 ఏళ్లలో 22 మంది కేంద్ర కమిటీ సభ్యులను ఎన్ కౌంటర్లలో కోల్పోయింది. అందులో 8 మంది కీలకమైన పొలిట్ బ్యూరో సభ్యులు ఉన్నారు. పోలీసు దాడుల్లో 5249 మంది మావోయిస్టులు చనిపోయారు. ఇందులో దాదాపు వేయి మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఈ ఏడాది జులై వరకు లెక్క తీస్తే పోలీస్ దాడుల్లో 171 మంది ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల లెక్క ప్రకారం 63 మంది సాధారణ పౌరులు, 44 మంది మావోయిస్టులు ఉన్నారు. ఇందులో 8 మంది గ్రామీణ మహిళలు ఉన్నారు. బీజాపూర్ జిల్లా ముద్దం గ్రామంలో 6 నెలల పసికందు ప్రాణాలు కోల్పోయింది. ఇంతటి మారణహోమం తమ పార్టీ ఎదుర్కొన్నట్లు మావోయిస్టులు తాజా విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. తామేం తక్కువ తినలేదని నిర్బంధం, ఎన్ కౌంటర్లను ఎదుర్కొంటునే ఈ 20 ఏళ్లలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ 4073 దాడులు నిర్వహించినట్లు మావోయిస్టులు చెబుతున్నారు. ఇందులో 3090 మంది చనిపోయారన్నది కామ్రేడ్స్ లెక్క. అయితే మూడేళ్లుగా శత్రువు నిర్బంధ పరిస్థితుల్లో, పోలీస్ దాడుల్లో పార్టీ నష్టపోకుండా ఉండేందుకు డిఫెన్స్ వ్యూహంలో ఉన్నట్లు మావోయిస్టులు చెబుతున్నారు. అంటే అగ్రెసివ్ గా తాము ఎదురు దాడులు చేయకుండా వెనుకంజ వ్యూహంతో సాగుతుంటే కేంద్ర ప్రభుత్వమే రెచ్చగొట్టేలా ఆపరేషన్ కగార్ పేరుతో తమపై దాడులకు దిగుతోందన్నది మావోయిస్టు పార్టీ ఆరోపణ. ఈ మూడున్నరేళ్లలో 439 మంది పార్టీ సభ్యులను కోల్పోయామని, 215 ఆయుధాలు కోల్పోయినట్లు, కొంత మేర ఉద్యమం కూడా బలహీనపడిందని మావోయిస్ట్ పార్టీ తన అంతర్గత సమీక్షలో తెల్చి చెప్పింది. అయితే కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను మాత్రం తిప్పికొట్టడం ఖాయమని ఇదే తమ లక్ష్యమని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. 2026 కల్లా దేశంలో మావోయిస్టు పార్టీని లేకుండా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మోదీ ప్రభుత్వం కొలువు తీరిన వెంటనే.. తమ వందరోజుల పాలనలో మావోయిస్టులను అంతం చేయడం తమ ప్రాధాన్యత అంశంగా కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. 2014 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీ దాదాపు 200 జిల్లాల్లో తమ ప్రభావం చూపుతుంటే, దాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ప్రభావం తగ్గించామని చెబుతోంది. 2024 సెప్టెంబర్ నాటికి 43 జిల్లాలకు మాత్రమే మావోయిస్టుల ప్రభావాన్ని పరిమితం చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ ఏడాది జనవరి నాటికి 700 మంది మావోయిస్టులను లొంగిపోయేలా చేయడమే, లేక ఎన్ కౌంటర్లలో చంపడమో జరిగిందని కేంద్ర ప్రభుత్వం లెక్కలు చెబుతున్నాయి. 2026 నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని ఇదే తమ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ చెబుతోంది. ఇది కేంద్ర ప్రభుత్వ వర్సెస్ మావోయిస్టు పార్టీ అన్నట్లుగా మారింది. అయితే ప్రస్తుత ప్రజాస్వామిక దేశంలో భౌతికంగా రూపు మాపడం వల్ల ఒక సిద్ధాంతం చచ్చిపోతుందనుకుంటే అది భ్రమే. ఇప్పటి వరకు ప్రపంచ చరిత్ర చూసినా, మన దేశంలో నక్సలిజం పురుడు పోసుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు జరిగిన నక్సల్ చరిత్ర చూసినా అతి తప్పే అని అర్థం అవుతుంది. అదే రీతిలో ఓ ప్రజా స్వామ్య దేశంగా పరిణితి చెందుతూ అడుగులు వేస్తోన్న మన భారత దేశంలో తుపాకితనో, తూటాలతోనో రాజ్యం సాధిస్తామని అనుకోవడం కూడా ఓ భ్రమే. ప్రజా బలంతో రాజ్యాల నిలబడతాయే తప్ప తుపాకి తూటాలతో రాజ్యాన్ని సాధించుకోలేమన్నది కూడా మన కళ్ల ముందు ఉన్న చరిత్రనే. ఈ చరిత్ర చెబుతోన్న పాఠాలు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు మావోయిస్టు పార్టీ గుర్తిస్తే మన దేశం ప్రజాస్వామ్య పరిణితి గల దేశంగా మరింత ముందుకు సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# బుకింగ్‌తో బుక్కయ్యారు..!





**గుంటూరు-సూర్య వాస్తవం:**

ఎంత కరుడు కట్టిన నేరస్తుడైనా ఎక్కడో చిన్న తప్పు చేస్తారనే పోలీసు నీతిని పాటించారో ఏమో.. ముగ్గురు ఐపీఎస్‌లు కూడా వెనకాముందు ఆలోచించకుండా? ఆవేశపడి అడ్డంగా బుక్కైపోయారా? అనే చర్చ జరుగుతోంది. వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ కేసులో పోలీసులకు చిక్కిన ఆధారాలు ముగ్గురు ఐపీఎస్ అధికారులు తప్పు చేశారనే బలమైన సాక్ష్యాలుగా చెబుతున్నారు. దీంతో ఆ ముగ్గురిపై చర్యలకు డీజీపీ నివేదిక ఇచ్చిన వెంటనే ప్రభుత్వం ఆగమేఘాలపై సస్పెన్షన్ వేటు వేసింది. నిజానికి ఏపీలో కొందరు ఐపీఎస్‌లపై వేటు చంద్రబాబు ప్రభుత్వం టార్గెట్‌గా ప్రచారం ఉంది. కానీ, ఏ తప్పు చేయకుండా ఎవరిపై చర్యలు తీసుకుంటారు? అందుకే అధికారుల తప్పులపై ఆధారాలు లభించేవరకు వేచి చూస్తున్నారని అంటున్నారు. తగిన సాక్ష్యాధారాలు లభించగానే చర్యలు తీసుకుంటున్నట్లు ముగ్గురు ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్ ద్వారా స్పష్టమవుతోందని అంటున్నారుగత ప్రభుత్వంలో కొందరు అధికారులు తమ పరిధులు దాటి వ్యవహరించారని, అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వేచి చూస్తోంది. ఇలా సుమారు 24 మంది ఐపీఎస్‌లకు పోస్టింగ్‌లు లేకుండా వెయిటింగ్‌లో పెట్టగా, వీరిలో 16 మంది రోజూ డీజీపీ ఆఫీసుకు వచ్చి హాజరు వేయించుకోవాలని మెమో జారీ చేసింది. అంటే ఈ 16 మందిపై ప్రభుత్వం గుర్రుగా ఉన్నట్లేనని చెబుతున్నారు. ఐతే ఇప్పుడు ఆ 16 మందిలో ముగ్గురిపై తాజాగా వేటు పడింది. ముగ్గురు ఐపీఎస్‌లపై ముంబై నటి కాదంబరి జెత్వానీ ఫిర్యాదే ప్రభుత్వానికి ఆయుధంగా మారిందని చెబుతున్నారు. సహజంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, తమకు ఫేవర్‌గా నడుచుకోవాలని ఉద్యోగులకు సూచిస్తుంది. కానీ, అధికారులు రూల్స్ ప్రకారమే నడుచుకుంటూ ప్రభుత్వాధినేతలు చెప్పే పనులను రిస్క్ లేకుండా చేస్తుంటారు. కాదంబరి జెత్వానీ కేసులో కూడా ఇదేవిధంగా ముందస్తుగా ప్రభుత్వ పెద్దలు సూచనల ప్రకారమే నడుచుకున్నారని అనుకున్నా? ఐపీఎస్‌లుగా తమ సుదీర్ఘ అనుభవాన్ని ఎలా విస్మరించారనే ప్రశ్న తలెత్తుతోంది. ఎఫ్ఐఆర్ కన్నా ముందే ఫ్లైట్ టికెట్లు బుక్ చేయడం, ముంబై విమానం ఎక్కేందుకు కేవలం అర గంట ముందు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై ఐపీఎస్లు ఎక్కడా జాగ్రత్త పడలేదనే విషయాన్ని బయటపెడుతోంది. ఈ మిస్టేక్సే వారు అడ్డంగా దొరికిపోయేలా చేసిందంటున్నారు. ఎన్నికల తర్వాత పరిస్థితులు తారుమారైతే తమ పరిస్థితి ఏమవుతుందనే కనీస ఆలోచన లేకుండా ఐపీఎస్‌లు వన్‌వే ట్రాఫిక్‌లో వెళ్లినట్లు? ఒకే కోణంలో ఆలోచించి ముందు వెళ్లడమే విస్తుగొలుపుతోందంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి వైసీపీ హయాంలోని గత ప్రభుత్వానికి ఈ కేసుతో ఒక స్పష్టమైన తేడా చెబుతున్నారు పరిశీలకులు. వైసీపీ ప్రభుత్వంలో అంతకుముందు ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలపై సమీక్షకు ప్రయత్నించారు. చంద్రబాబుతోసహా టీడీపీలోని కీలక నేతలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. కానీ, ఆయా కేసుల్లో అరెస్టైన నేతలు తప్పు చేసినట్లుగా ఆధారాలు చూపించలేకపోయారనే ప్రచారం ఉంది. చంద్రబాబు కేసులో తగిన ఆధారాలు సేకరించకుండానే అరెస్టు చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇక అచ్చెన్నాయుడిని అరెస్టు చేశాక సాక్ష్యాలు లేవని ఏకంగా కోర్టుకి నివేదించినట్లు గుర్తు చేస్తున్నారు. కానీ, ఇప్పుడు ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ముందుకు వెళుతోందని అనిపిస్తోంది. అధికారులైనా, నేతలపైన అయినా కేసులు నమోదు చేసినా, సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకున్నా, వారు ఎక్కడా ప్రశ్నించలేని పరిస్థితిని తీసుకువస్తోంది. ఒక వేళ ఎవరైనా కోర్టుకు వెళ్లిన తగిన సాక్ష్యాధారాలు చూపిస్తే ప్రభుత్వ వాదనే నెగ్గేలా జాగ్రత్తలు తీసుకుంటోందని చెబుతున్నారు. టీడీపీ కార్యాలయాలు, చంద్రబాబు నివాసంపై దాడి కేసులో ఇప్పటికే వైసీపీ నేతలు కోర్టులు, పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతుండగా, ఇసుక కుంభకోణంలో ఆ శాఖ డైరెక్టర్గా పనిచేసిన వెంకటరెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ఇక ఆయనపై ఏసీబీ కేసు నమోదు చేయగా, అరెస్టు భయంతో వెంకటరెడ్డి విదేశాలకు వెళ్లిపోయారంటున్నారు. ఇదేవిధంగా బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి కూడా అరెస్టు ముప్పును ఎదుర్కొంటున్నారు. లిక్కర్ కేసులో ఆయన చుట్టూ ఉచ్చు బిగించిన ప్రభుత్వం?. ఈ కేసులో వైసీపీ ముఖ్య నేతల పాత్రపై కూపీ లాగుతోంది. ఇలా కూటమి ప్రభుత్వం టార్గెట్‌తో గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన అధికారులు దోషులవుతుంటే? సూత్రదారులైన వైసీపీ నేతలు కూడా త్వరలో అరెస్టు అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దీంతో ఏపీ రాజకీయం ఇప్పట్లో చల్లారే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు.

# 19న మద్యం కొత్త పాలసీ నోటిఫికేషన్

## ఒకటి నుంచి అమల్లోకి లిక్కర్ విధానం

**విజయవాడ-సూర్య వాస్తవం**



ఏపీలో ఈ నెల 19న కొత్త మద్యం పాలసీ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. ఈ నెల 18న జరిగే క్యాబినెట్ భేటీలో కొత్త మద్యం పాలసీపై చర్చించనున్నారు. అనంతరం నూతన మద్యం పాలసీపై నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ కొత్త లిక్కర్ పాలసీని అక్టోబర్ 1 నుంచి అమలు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించి ఆన్ లైన్ లో లాటరీ ద్వారా షాపుల లైసెన్సులు జారీ చేయనుంది ప్రభుత్వం. వైసీపీ హయాంలో మద్యం షాపులు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడవగా ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే అవకాశం ఉంది. అటు ఇప్పటికే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త మద్యం విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనికి సంబంధించిన కసరత్తు పూర్తైంది. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించిన విధివిధానాలు కూడా ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 18న జరిగే మంత్రి మండలి సమావేశంలో కొత్త లిక్కర్ పాలసీపై పూర్తిస్థాయిలో చర్చించి, ఈ నెల 19వ తేదీన దీనికి సంబంధించిన ప్రకటన రిలీజ్ చేసే అవకాశం ఉంది. కొత్త మద్యం పాలసీకి సంబంధించి ఇప్పటికే దశలవారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు సీఎం చంద్రబాబు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీపై ఏపీ అధికారులు స్టడీ చేశారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మద్యం విధానాలపై అధ్యయనం చేశారు. అక్కడ ఏయే రకాల బ్రాండ్లు అమ్ముతున్నారు, ధరలు ఏ విధంగా ఉన్నా, మద్యం షాపుల నిర్వహణ ఎలా ఉంది తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరిగింది. దీనిపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు అధికారులు. దీనిపై దశలవారిగా సీఎం చంద్రబాబు, మిగతా మంత్రుల సమక్షంలో చర్చలు జరిపారు. తర్వాత ఒక కొత్త మద్యం విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ నెల 18న మంత్రి మండలిలో కొత్త లిక్కర్ పాలసీపై చర్చించి ఆమోదం తెలిపిన తర్వాత 19వ తేదీన నూతన మద్యం పాలసీకి సంబంధించిన ప్రకటనను ప్రభుత్వం విడుదల చేయనుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత ప్రభుత్వం హయాంలో మద్యం పాలసీలో అమలు చేసిన విధివిధానాలను పూర్తిగా రద్దు చేసే అవకాశం ఉంది. ఆన్ లైన్ లో లాటరీ ద్వారా మద్యం షాపులు ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించే విధానాన్ని చంద్రబాబు సర్కార్ తీసుకురానుంది. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించింది. ప్రభుత్వమే సొంత మద్యం బ్రాండ్లను తయారు చేసింది. అయితే, జగన్ ప్రభుత్వం.. గతంలో ఉన్న బ్రాండ్లను రద్దు చేసి, నకిలీ బ్రాండ్లు సృష్టించి, నకిలీ మద్యాన్ని సరఫరా చేయటం వల్ల రాష్ట్రంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసే విధంగా విధానం తీసుకొస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ తరహా విధానంపై దృష్టి సారించింది.

## విశ్వాన్ని సృష్టించిన దేశ శిల్పి విశ్వకర్మ...

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**- కలెక్టరేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు**



**చిత్తూరు– సూర్యా వాస్తవం :** విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా సచివాలయం లోని పాత గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వ కర్మ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 న శ్రీ విరాట్విశ్వకర్మ జయంతి మహెూత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సందర్భంగా శిల్పకారులను, కళాకారులను గౌరవించుకోవాలన్నారు. విశ్వ బ్రాహ్మణులు తమ అత్యుత్తమ శిల్పకళా నైపుణ్యం తో కర్ర, ఇనుము, పిత్తళి, బంగారం వంటి వస్తువుల రూప కల్పనలో దశాబ్దాలుగా తమ వృత్తినికొనసాగిస్తున్నారన్నారని, వీరి శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేస్తుందని, ఆర్థిక సహాయం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు అంద జేయడం ద్వారా భరోసా కల్పిస్తోంద న్నారు. ఈ విశ్వకర్మ జయంతి సందర్భంగా మనం శిల్పకారులు, కళాకారులు ఎంత ముఖ్యమో గుర్తించాలని, వారి కృషి, వారసత్వం మనం తరతరాలుగా స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా, డిఆర్‌డిఏ పి డి తులసి, సోషల్ వెల్ఫేర్ డి డి రాజ్యలక్ష్మి, కలెక్టరెట్ ఏఓ కులశేఖర్‌లతో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రంభ దొరబాబు, విశ్వకర్మ స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరత్నం రెడ్డి, కోశాధికారి కృష్ణమాచారి, శివకుమార్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది కొరత తీర్చండి

**- డిజిపి ద్వారక తిరుమలరావుకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు విజ్ఞప్తి**

**రాయదుర్గం – సూర్యవాస్తవం:** అనంతపురం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలు శ్రీని వాసులు మంగళవారం రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు గారికి విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి తిరుమలరావుని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా... రాయదుర్గం సూర్య వాస్తవం ప్రతినిధితో ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ... రాయదుర్గం నియోజక వర్గం లోని... ఐదు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ అధికంగా ఉన్నందు వలన ఒక్క రాష్ట్రం నుండి రాయదుర్గం నియోజకవర్గం లో సరిహద్దుల్లో.... కానిస్టే బుల్ కానిస్టేబుల్ కొరత భారీగా ఉందన్నారు. పక్క రాష్ట్రాలకు, మద్యం, అధికంగా తరలియకుండా నియోజక వర్గ సరి హద్దుల్లో నిఘాతోపాటు, పోలీస్ కార్యక్రమాలకు ఇబ్బందిగా మారకూడదని ఆయన అన్నారు. పోలీసులకు సిబ్బంది కొరత ఉన్నందువలన వారి కార్యక్రమాలకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. వెంటనే రాష్ట్ర డిజిపి స్పందించి రాయదుర్గం నియోజకవర్గంలో ఐదు పోలీస్ స్టేషన్లో గాను, సరిహద్దుల నిఘా కొరకు పోలీస్ కానిస్టేబుల్‌లను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు సూర్య వాస్తవం ప్రతినిధితో కాల్వ శ్రీనివాసులు చారవాణి ద్వారా వివరించారు.



## అట్టహాసంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం



**పామిడి – సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పామిడి పట్టణములో గ్రామ సచివాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పామిడిలో అట్టహాసంగా స్వచ్ఛత హీ 2024 సేవా కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 మహాత్మ గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హీ కార్యక్రమం మండల గ్రామస్థాయి వరకు స్వచ్ఛత హీ కార్యక్రమాలు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పామిడి గ్రామ సచివాలయం నుండి ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఊరేగింపుగా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో శశికళ, ఎంఈఓ గేయే నాయక్, పంచాయితీ ఈవో చంద్రశేఖర్, మెప్మా చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, పారిశుధ్య కార్మికులు కార్మికులు అందరూ కలిసికట్టుగా స్వచ్ఛత హీ కార్యక్రమాన్ని చేపట్టారు.

# భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దాం

**- ప్రతి మునిసిపాలిటీ, మండలాలలో గల ప్రభుత్వ వసతి గృహాలను పరిశుభ్రం చేయండి :కలెక్టర్**



**చిత్తూరు– సూర్యావాస్తవం :** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఎం పి డి ఓ లు, ఈ ఓ పి ఆర్ డి లతో నేటి (సెప్టెంబర్ 17) నుండి ప్రారంభమవుతున్న స్వచ్చతా హి సేవ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన అంశాలకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరితో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమా లను ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1 వ తేదీ వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా"కార్యక్రమాలను అన్ని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలోనిర్వహించాలని అధికారు లందరూ సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులను, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్చతా హి సేవ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ప్రధానమని వీరి ద్వారా మార్పుమొదలవుతుందన్నారు. షెడ్యూల్ ప్రకారం 15 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేయాలని డి పి ఓ ను, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వ హించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రభుత్వ కార్యాలయాలువిద్యా సంస్థలు, బహిరంగ స్థలాలలో నిర్వహించాలన్నారు. దీనితో పాటు డ్రైనేజి వ్యవస్థను శుభ్రం చేయటం, ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా నిర్వహించాలని సూచించారు. గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని ఎక్కడా వారి జీతాలకు సంబంధించి సమస్యలు లేకుండా చెల్లింపులు చేసి వారిని పారిశుద్ధ్య నిర్వహణలో నిమగ్నం చేయా లన్నారు. దీనితో పాటు వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేయాలని క్లోరినేషన్ ప్రక్రియను నిర్వహించేలా పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు.

ప్రతి పంచాయతీ/మునిసిపాలిటీ లో చెత్త కుప్పలను తొలగించాలని, రోడ్డు కు ఇరువైపులా ఉన్న వ్యర్థ పదార్థాల కుప్పలను కూడా శుభ్రం చేయాలని తెలిపారు. ప్రతి మునిసిపాలిటీ, మండ లాలలో కల ప్రభుత్వ వసతి గృహాలలో కూడా పరిశుభ్రం చేయాలని, సెప్టిక్ ట్యాంక్ లని శుభ్రం చేయాలన్నారు. ఈ పనిని డ్రైవ్ మోడ్‌లో చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం ఆరోగ్య శిబిరాలను నిర్వహించా లని, వారికి హెల్త్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లిస్తున్నట్లైతే అందుకు సంబందించిన చెల్లింపులు సరిగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపాలిటీలు, మండలా లలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఉన్న సిబ్బంధి, వసతులతో ఒక పంచాయతీ/వార్డును పూర్తిగా శుభ్రం చేసిన పిదప మరొక పంచాయతీని ఎంపిక చేసుకొని పనులు చేపట్టా లన్నారు. ఈ విషయంలో కుప్పం మునిసి పాలిటీ/ మండలం వారి పనితీరు బాగున్నదని అభినందించారు. మునిసిపల్ కమిషనర్లు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని దీనితో పాటు ట్యాక్స్ కలెక్షన్ పన్నుల వసూళ్లు, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జెడ్ పి సి ఇ ఓ గ్లోరియా, డి పి ఓ లక్ష్మీ డి అర్ డి ఏ, హౌసింగ్ పిడిలు తులసి, పద్మనాభం సాంఘీక సంక్షేమ శాఖ డి డి రాజ్యలక్ష్మి, ఎల్ డి ఎం హరీష్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ మంచి నాయకున్ని కోల్పోయాం..!

**- నడిపి ఓబయ్య కుటుంబానికి అండగా నిలుస్తాం**

**- కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి**



**దువ్వూరు– సూర్యావాస్తవం :** మాజీ ఎంపీపీ వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు జెర్రీ నడిపి ఓబయ్య యాదవ్ గత రెండు రోజుల క్రితం మృతి చెందారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులోని నడిపి ఓబయ్య యాదవ ఇంటికివెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,నడిపి ఓబయ్య చిత్రపటానికి కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి, రఘురామిరెడ్డి లు మాట్లాడుతూ వైయస్సార్ అంటే నడిపి ఓబయ్య కు చాలా అభిమానమని ఎంతమంది పార్టీలు మారిన ఆయన వైయస్ కుటుంబం తోనే కలిసి ఉన్నారని తెలిపారు. ఆయన లేని లోటు పార్టీకి తీవ్ర నష్టమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారు కోరారు. జెర్రీ కుటుంబానికి ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు గోపిరెడ్డి బాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటీ మాజీ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జెర్రీ హరికృష్ణ యాదవ్, వైయస్సార్ పార్టీ నాయకులు సంఘన హరినాథ్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోగటం వీరారెడ్డి, తుమ్మల మస్తాన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వివి స్వామి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేషంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ

**రాయదుర్గం– సూర్యావాస్తవం:** భారతదేశ ప్రధాని, భారతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ 74 వ జన్మదిన సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్లో ఈనెల అక్టోబర్ 17వ తేదీ నుండి వచ్చేనెల రెండవ తేదీ వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు.. రాయదుర్గం బిజెపి నాయకులు... రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింక వసుంధర, అసెంబ్లీ కన్వీనర్ హంబోజీరావు,, పట్టణ కార్యదర్శి ప్రకాష్, శివానంద పూజారి నాగరాజు కంప్లీ శంకర్ పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర, అసెంబ్లీ కన్వీనర్ అంబాజీరావు మాట్లాడుతూ... భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన సందర్భంగా రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో 70 మంది రోగులకు బ్రెడ్లు పండ్లు పాలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. భారతదేశ ప్రధానిగా మూడవసారి గెలుపొంది దేశంలోనే ప్రజా సేవకుడిగా నిలబడిన ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు జరుపుకోవడం మా అదృష్టంగా భావించా మన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు ప్రజా నాయకుడిగా ఉండాలని భారతదేశ ప్రజలతో పాటు, రాయదుర్గం బిజెపి నాయకులు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 17 నుండి వచ్చేనెల రెండవ తేదీ వరకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు వారు పేర్కొన్నారు.. అనంతరం రాయదుర్గం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పూలహారం వేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.





## నాయి బ్రాహ్మణుల ఐక్యత వర్ధిల్లాలి....

**- నూతన కమిటీ ఏర్పాటుకు రంగం సిద్ధం : కృష్ణ**

**రాయదుర్గం– సూర్య వాస్తవం ప్రతినిధి:** రాయదుర్గం నాయి బ్రాహ్మణులు నూతన కమిటీ ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేసినట్టు నాయి బ్రాహ్మణ సోదరులు కృష్ణ, చంద్రశేఖర్, నేత్రపల్లి వెంకటేశులు, జుండంపల్లి రామాంజనేయులు, లోక నాథ్, తదితరులు తెలియపరిచారు. ఈ సందర్భంగా పట్టణ నాయి బ్రాహ్మ ణులు సంఘం నాయకులు కృష్ణ,చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి నాయి బ్రాహ్మణులను గత నాయి బ్రాహ్మణ సంఘ నాయ కులు, అణచివేశారని వారు ఆవేదన వ్యక్త పరిచారు. సంఘం అభివృద్ధి కొరకు, నాయి బ్రాహ్మణుల కళ్యాణమంటపం కొరకు 8 సంవత్సరాల నుండి నాయి బ్రాహ్మణులు ఆశను గత నాయకులు తుంగలో తొక్కారని వారు ఆవేదన వ్యక్త పరిచారు. పట్టణంలోని నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయడానికి, సంఘం అభివృద్ధి కొరకు, నాయి బ్రాహ్మణుల కళ్యాణమంటపం కొరకు ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణులు త్వరలో ఎన్నుకో బడే నూతన కమిటీ కు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పట్టణ నాయి బ్రాహ్మణ సోదరులకు కృష్ణ, చంద్రశేఖర్, రామాం జనేయులు, లోకనాథ్ తదితరుల నాయి బ్రాహ్మణులు పిలుపునిచ్చారు. పట్టణంలోని దుర్గమ్మ దేవి ఆలయం లో త్వరలో జరగబోయే నూతన కమిటీ ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు నూతన కమిటీ ఏర్పాటుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వారు తెలిపారు.



## రైతుల ఈకేవైసీ వేగంగా చేపట్టాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం క్రైం -సూర్యవాస్తవం:** ఈ పంట కార్యక్రమంలో భాగంగా రైతుల ఈకేవైసీ వేగంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం యాడికి మండలం నిట్టూరు గ్రామంలో ఈపంట కార్యక్రమంలో భాగంగా రైతుల ఈకేవైసీ అథంటికేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఈకేవైసీ అథంటికేషన్ కార్యక్రమం గురించి మీకు సమాచారం ఉన్నదా లేదా అని జెసి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అందరూ తమ భూమి వివరాలు పంట వివరములు కరెక్టుగా ఉన్నవో లేదో పరిశీలించుకోవాలని, తర్వాతనే ఈకేవైసీ అథంటికేషన్ ప్రక్రియను చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**హిందూపూర్ టౌన్- సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణ బిజెపి అధ్యక్షుడు కరణం నగేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణములో ఓ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పలాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉంటూ భారతదేశాన్ని మరింత సమర్థవంతంగా పరిపాలించి ప్రజాభివృద్ధికి పాటుపడాలని వృద్ధులు దీవించారు,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కుల మత ప్రాంతాలు పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నారని కరణం నగేష్ బాబు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ బిజెపి. కో కన్వీనర్ వెంకట శివప్ప ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్ ఉపాధ్యక్షుడు రవి కార్యదర్శి సత్యనారాయణ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షు రాలు లక్ష్మి నాయకులు భారతి చౌడప్ప ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీని కలిసిన పోలీస్ ఆఫీసర్ అసోసియేషన్ పెద్దయ్య

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** అనంతపురం అదనపు ఎస్పీ డి.వి.వి రమణమూర్తి ని పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు తలారి పెద్దయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ 14వ బెటాలియన్ డీఎస్పీగా



ఉన్నప్పుడు డి.వీ.వీ రమణమూర్తి సేవలు మరువ లేనిదని ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతుందనీ తెలిపారు.అనంతరం వారు పలు విషయాలపై చర్చించారు.

## వైవిధ్యమైన ఆహారం తల్లీబిడ్డకు శ్రేయస్కరం

### - ఐసీడీఎస్ పీడీ డాక్టర్ శ్రీదేవి
### - పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన
### - వంద రోజుల ప్రణాళిక అమలులో ఐసీడీఎస్ అధికారులు

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** గర్భం ధరించినప్పటి నుంచి వైవిధ్యమైన ఆహారం తీసుకోవా లని, అప్పుడే పుట్టబోయే బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బళ్లారి నున్న శ్రీదేవి అన్నారు. కలెక్టర్



డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళిక అమలులో భాగంగా శింగనమల ప్రాజెక్టు పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలం ఆనంతరాయ సాగర్ కాలనీలో డోర్ టు డోర్ వెళ్లారు. గర్భిణులు, బాలింతలు, శిశువులు ఎప్పుడెప్పుడు ఎటువంటి ఆహారం తీసుకోవాలని చక్కగా వివరించారు. పిల్లలు పెరిగేకొద్దీ తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి అవగాహన కల్పించారు. అనుబంధ పోషకాహారం ప్రాధాన్యత గురించి చెప్పారు.ఆకు కూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు, అందుబాటులో చౌకగా లభించే పదార్థాల గురించి వారికి వివరించారు.శింగనమల సీడీపీఓ ఉమా శంకరమ్మ, సూపర్ వైజర్లు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'స్వచ్ఛతాహి సేవ' ప్రారంభం

### - ఊరేగింపు చేసిన అధికారులు విద్యార్థులు



**నార్పల -సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన నార్పలలో ఎంపీడీవో దివాకర్ ఈవో ఆర్ డి శైలజా రాణి ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ఉపసర్పంచ్ గవ్వల శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత దాని ప్రాధాన్యత, మరుగుదొడ్ల యొక్క ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ తదితర నినాదాలు చేస్తూ మండల కేంద్రమైన నార్పలలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, పలు పాఠశాలల్లో తదితర ప్రాంతాల్లో పరిసరాలను పరిశు భ్రం చేశారు అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయ తీలలో కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి జాతిపిత మహాత్మ గాంధీ జన్మదినం అక్టోబర్ 2 వరకు జరుగుతాయి అని తెలిపారు. అనంతరం బాలుర పాఠశాల ఆవరణంలో పొడి చెత్త తడి చెత్త పై విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచా యితీ కార్యదర్శులు సాయి చరణ్, శ్రీనివాసులు, పరశు రాం, జనసేన నాయకులు గంజిగుంట రామకృష్ణ, తుపాకుల విజయ భాస్కర్,పొన్నతోట రామయ్య, రహంతుల్లా, వార్డు మెంబర్ నాగభూషణ ఉపా ధ్యాయులు చెన్నకేసవ, దావుద్, లింగన్న, హరనాథ్, రాజేశ్వరి, పంచాయతీ కార్మికులు ప్రభుదాస్, శివ శంకర్, కుల్లయప్ప, శ్రీనివాసులు, నారాయణస్వామి, బాలాజీ నాయక్ ,లక్ష్మినారాయణ, కైకమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ ఉద్యమంలో

# అందరూ భాగస్వాములు కావాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపు

**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:** స్వచ్ఛత హి సేవ ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ - 2024లో భాగంగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు భాగస్వామ్యంతో మంగళవారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం టవర్ క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్




పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలుపెట్టారని, ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిరోజు ఒక కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగు తుందన్నారు. మన జిల్లా, పట్టణం, మండలం, గ్రామం, వీధి, మన ఇళ్లు, మన కార్యాలయం అన్ని కూడా స్వచ్ఛంగా ఉంచాలన్నారు. 2017వ సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, ఈ సంవత్సరం స్వచ్ఛత హి సేవ పేరుతో మొదలుపెట్టామన్నారు. నగరంలోని టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహి ంచామని, ఇందులో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. నగరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉపయోగించరాదని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛత పట్ల మన స్వభవంలోనూ, సంస్కారంలోనూ మార్పు రావాలన్నారు. స్వచ్ఛత హి సేవ కింద విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహించాలని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.




## ప్రపంచ పేషెంట్స్ డే




**అనంతపురం వైద్యం -సూర్యవాస్తవం :** స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సర్జరీ విభాగము సెమినార్ హాల్ లో "ప్రపంచ పేషెంట్స్ సేఫ్టీ డే" సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన పేషెంట్స్ కు మరియు అటెండెన్స్‌కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఈ బి దేవి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ పాల్ రవికుమార్, సర్జరీ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ రామస్వామి నాయక్,ఆర్ఎంఓ డాక్టర్ హేమలత పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన ప్రపంచ పేషెంట్స్ సేఫ్టీ డేగా నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం "రోగి భద్రత కోసం రోగనిర్ధారణను మెరుగుపరచడం -దీన్ని సరిగ్గా పొందండి సురక్షితంగా ఉండండి" అన్న నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నదని తెలియజేశారు. ఏ వ్యాధి కైనా వ్యాధి నిర్ధారణ ముఖ్యమని వ్యాధి నిర్ధారణ కచ్చితంగా తెలిసినప్పుడే ఏ డాక్టర్ అయినా సరైన వైద్యం అందించగలరని కాబట్టి ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని మొదటిగా వ్యాధి నిర్ధారణ గావించుకొని వైద్యం పొందాలని తెలియజేశారు .కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అన్ని రకాల వ్యాధులకు వ్యాధి నిర్ధారణ ఉచితంగా చేయడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.



## నులిపురుగుల నివారణ దినోత్సవం

### - మండల వ్యాప్తంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**గుమ్మగట్ట -సూర్యవాస్తవం:** గుమ్మగట్ట మండలం పిహెచ్‌సి గుమ్మగట్ట వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఆధ్వర్యంలో ఎంపీడీవో నరసింహమూర్తి గుమ్మగట్ట జడ్పీ హెచ్ఎస్‌లో ఆల్బెండజోల్ మాత్రలు మొదటగా పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత మండలంలో 15 సచివాలయం పరిదిలలోని గ్రామాల్లోని మొత్తం 56 స్కూళ్లలో, 67 అంగన్వాడీ సెంటర్లలలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు వైద్య సిబ్బంది మింగిచడమైంది. మొత్తం మండలం వ్యాప్తంగా 12,170 మంది పిల్లలు గాను 11850 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం అయినది. ఈ రోజు మిగిలి పోయిన వారికి మాప్ డే 25/9/2024 తేదీన మాత్రలు మింగించబడును. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురళీధర్ సూపర్వైజర్ ఆదిబయమ్మ, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## ఉత్తమ సేవాతత్పరుడు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు!



**కడప – సూర్యవాస్తవం :** ఉత్తమ సేవా తత్పరుడు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు అని వైయ స్సార్ కడప జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, సహాధ్యక్షుడు గోవింద నాగరాజు పేర్కొన్నారు. హనుమంతరావు 78వ జన్మదినాన్ని పురస్కరించుకొని కడప మహాకవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ, హనుమంతరావు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచి, నిరంతర సాహిత్య, సామాజిక సేవ చేశారన్నారు. తొలి తెలుగు రామాయణ రచయిత్రి మొల్లమాంబ కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లి, ఆమె విగ్రహాలను ఏర్పాటు చేసి, జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వ హించిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు సుధాకర్, సుబ్బా రావు, త్రివిక్రమ్, అంజి, నరసింహ, మూలాన ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు రాయల్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## 9435 మందికి నులిపురుగుల మాత్రలు పంపిణీ

**దువ్వూరు– సూర్య వాస్తవం:** మండల పరిధిలోని 9633 మంది విద్యార్థులకు గాను 9435 మంది విద్యార్థులకు 98 శాతం మూ నులిపురుగుల మాత్రలు మింగించినట్లు మండల ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, పిహెచ్ఎన్ శాంతకుమారి తెలిపారు. మంగళవారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో 1 సంవత్సరం నుండి 19సంవత్సరాలవయస్సు కల్గిన విద్యార్థులకు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయకుమారి, మండలఆరోగ్యవిస్తరణ అధికారి రాజగోపాల్, పిహెచ్న్ శాంతకుమారి, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కస్తూర్బా గాంధీ విద్యాలయం ఏఎన్ఎం మాధవి, అంగన్వాడీ సిబ్బంది ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవపై అవగాహన




**మైదుకూరు– సూర్యవాస్తవం:** స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం నుండి సుమారు 500 మంది తో ర్యాలీగా మైదుకూరు శ్రీకృష్ణదేవరాయలు కూడలి నుండి పొట్టిశ్రీరాములు సర్కిల్ మీదుగా మైదుకూరు పట్టణంలో ప్రధాన రోడ్లలో భారీ ర్యాలీ నిర్వహించి శ్రీకృష్ణదేవ రాయలు సర్కిల్లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత హై సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పుట్టా సుధాకర్ యాదవ్, శాసనసభ్యులు, పుట్టా మహేశ్ యాదవ్ ఏలూరు గౌరవ పార్లమెంట్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మండల తహశీల్దారు. వి. రాజసింహ నరేంద్ర , పి. లక్ష్మీదేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇందులో రెవిన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ టి. యమ్. పద్మాలత, సచివాలయ సిబ్బంది, ఐ. సి. డి. యస్. సిబ్బంది మునిసిపల్ కమిషనర్, మైదుకూరు, వారి సిబ్బంది, పోలీస్ శాఖ వారు మండల స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించాలి

**ప్రొద్దుటూరు–సూర్యవాస్తవం:** స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించడంలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గోపవరం పంచాయితీలో స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమాన్ని గ్రామ సచివాలయం నుంచి టివిఆర్ హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ సర్కిల్లో విద్యార్థులతో కలిసి మానవ హారం నిర్వహించారు. డిఎల్డిఓ సుబ్రమణ్యం, పంచాయితీ సెక్రటరీ రామకృష్ణ, ఇఓఆర్డి రామాంజనేయులరెడ్డి, గోపవరం పంచాయితీ గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# భూమిరెడ్డి రవికళ్యాణ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

**మైదుకూరు – సూర్యవాస్తవం:**
ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల తెలుగు కవులు రచయితల మధ్య భూమిరెడ్డి రవికళ్యాణ్‌కు కవిరత్న, సేవారత్న, కళారత్న, ప్రతిభ పురస్కారం సంగీత, సాహిత్య, లలిత కళా ఉత్సవాలు భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు చేతుల మీదుగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కలెక్టర్ శివశంకర్ లోతేటి గారి సంతకాలతో కూడిన సర్టిఫికెట్‌తో గౌరవ పురస్కారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

ఆధ్వర్యంలో భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు కవిరత్న, సేవారత్న, కళారత్న, ప్రతిభ పురస్కారం మెమొంటో, సర్టిఫికెట్ తో సత్కరించారు. సంగీత, సాహిత్య, లలిత కళా ఉత్సవాలు,భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత పండితరత్న తెలుగు సాహిత్యం, జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు 78వ జన్మదిన సందర్భంగా,మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం,శ్రీ భాగ్యరత్న ఫౌండేషన్, తెలుగు భాషా వికాస ఉద్యమం, సంయుక్త ఆధ్వర్యంలో వై.యస్.ఆర్. కడప జిల్లా బద్వేల్ లోనిప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనములో సంగీత, సాహిత్య, లలిత కళా ఉత్సవాలు సెప్టెంబర్ 16వ తేదీ సోమవారం, ఉదయం 10 గంటలకు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గానుగపెంట హనుమంతరావు శిష్యుడు మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే, టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్, హాజరు కావడం జరిగింది. వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాల్సి ఉండగా అతి ముఖ్యమైన పని ఉండి కార్యక్రమానికి రాలేకపోయారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్, విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, గారి చేతుల మీదుగా శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గిడుగు జాతీయ కళా సాహిత్య అవార్డు, నంది గోల్డెన్ అచ్యుమెంట్ అవార్డు, పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు గ్రహీత భూమిరెడ్డి రవికళ్యాణ్ కు కవిరత్న, సేవారత్న, కళారత్న, ప్రతిభ పురస్కారం మెమొంటో, సర్టిఫికెట్ మీద ఎమ్మెల్యే కలెక్టర్ గారి సంతకాలతో ఉన్న సర్టిఫికెట్ను ఎమ్మెల్యే గారి చేతులమీదుగా ప్రశంసా పత్రం పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ మొల్ల సాహితీ పీఠం శ్రీ భాగ్యరత్న ఫౌండేషన్ విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకొని తెలుగు సాహిత్యానికి అహర్నిశలు కృషి చేసిన కవి రచయిత తెలుగు భాష పై తనకున్న మక్కువ అందరినీ



ఆప్యాయతతో కలుపుకొని పోయే ఉత్తమ తెలుగు ఉపాధ్యాయుడుగా భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీతగా విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు గారి చేతుల మీదుగా మరియు మైదు కూరు తాలూకా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి చేతుల మీదుగా ఈ పురస్కారం సన్మానం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పుట్ట, వారి కుమారుడు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ అఖండ విజయంతో గెలుపొందిన తర్వాత మొక్కుబడిగా పెద్దమ్మ తల్లి గుడి నుండి బ్రహ్మంగారి మఠం వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి కి మొక్కుబడిగా పాదయాత్ర వెళ్లి మొక్కుబడి చెల్లించుకోవడం జరిగిందని మైదుకూరు నియోజక వర్గం స్థాయిలో తాగునీరు సమస్య నుండి ప్రతి చెరు వుకు నీరు తెప్పించడంలో అలుపెరుగని కృషి చేశారని మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్రాన్ని కదిలించగల శక్తి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఉందని నిరంతరం ప్రజలతోనే ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ప్రజా సమస్యకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా చేతుల మీదుగా ఈ సన్మానం తనకెంతో గౌరవాన్ని పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిందని ఎమ్మెల్యే గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకవులు, కళాకారులు, గాయకులు, విద్యార్థులు, అధికార, అనధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరుగుతుంది.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - మండల తెలుగుదేశం అధ్యక్షులు భాను గోపాల్ రాజు

**వీరబల్లి – సూర్యవాస్తవం:**




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వీరబల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు అన్నారు. స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా వీరబల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లి నుంచి బస్టాండ్ వరకు స్వచ్ఛత నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. భారత ప్రధాని మోదీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ స్ఫూర్తితో అక్టోబర్ రెండు గాంధీజీ జయంతి వరకు జరిపే స్వచ్ఛత వారోత్సవాలు లో భాగంగా మంగళవారం పరిసరాల పరిశుభ్రత పై ప్రజలందరిలో అవగాహన కల్పించేందుకు విద్యార్థు లతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ప్రజ లందరూ పరిశుభ్రతను తమ అనుదిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పరిశుభ్రమైన పరిసరాల ద్వారానే వ్యాధులను దూరం చేయవచ్చని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఈ సంద ర్భంగా ఎంపీడీవో రామచంద్ర రెడ్డి, వీరబల్లి మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను తడి చెత్త , పొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీకి సంబంధించిన వాహనము తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారికి అందజేసి పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో సహకరించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత మన సాంస్కృతిక జీవన విధానంలో భాగమని తరతరాలుగా మనకు తెలియకుండానే మనము దానిని అనుసరిస్తూ వస్తున్నామని కేవలం శుభ్రత అనేది ప్రభుత్వాలకు మాత్రమే వదిలివేయ కూడదని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా అసోసియేట్ సైన్స్ అధికారి పల్లం రామచంద్ర మాట్లాడుతూ మారుతున్న ఆధునిక సమాజంలో కాలుష్యం రోజు రోజుకు పెరిగిపోతుందని తద్వారా భూతాపం పెరిగి అనేక రకాల కాలుష్యాలకు కారణమవుతోందని ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించడంతోపాటు ఇంటికి ఒక చెట్టు నాటి కాలుష్యాన్ని నివారించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రెడ్డయ్య పలువురు అధికారులు ఉపాధి హామీ సిబ్బంది , వెలుగు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో స్వచ్ఛభారత్‌ను నిర్మించుకుందాం

### - సిఐ పురుషోత్తమ రాజు




**కడప జిల్లా,చెన్నూరు–సూర్య వాస్తవం :** ప్రతి ఒక్కరూ తమ వంతు కృషితో సమన్వయంగా పరిసరాల పరిశుభ్రతను పాటించి స్వచ్ఛ భారత్ కొరకు పాటు పడదామని సిఐ పురుషోత్తమరాజు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెన్నూరు మండలాన్ని ఆరోగ్యకరమైన మండలంగా తీర్చిదిద్దుకుందామని మండల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పారిశుధ్య కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సాధారణ సమ యంలో పరిశుభ్రతపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని అందుకే ప్రభుత్వ అధికారుల పిలుపుమేరకు ప్రజలు ఆరోగ్యపరంగా పరిసరాలపరంగా ఆరోగ్యంగా ఉండి కుటుంబాలను సంక్షేమంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, గ్రామ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ జీన్ భాస్కర్ రెడ్డి ,నాయకులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి ,వారిష్ ,పలువురు వార్డు సభ్యులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వనమాతకు హరితవందనం

### - మొక్కలను పెంచడం ప్రతి పౌరుని బాధ్యత

### - ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి




**కడప– సూర్యవాస్తవం :** వాతావరణంలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి పచ్చదనం ఎంతగానో సహాయపడుతుంది. భారత అటవి శాఖ, ఆంధ్రప్రదేశ్ అటవి శాఖ వారి సంయుక్త నిర్వహణలో కడప నగరంలోని ఆంధ్రప్రదేశ్ అటవి శాఖ పరిధిలో ఉన్నటువంటి నగర వనంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో కలిసి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి బ్యూరో శ్రీనివాసులు రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ కుమార్ రెడ్డి, కడప నగరపాలక సంస్థ కమిషనర్, నందన్ మొదలగువారు కలిసి అమ్మ పేరు మీద మొక్కలు నాటారు. మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణంలో కాలుష్యం నివారించవచ్చు అని మాధవి విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు నగర పాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు.

# నులిపురుగుల రహిత సమాజంగా తీర్చిదిద్దుదాం

**- ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం : చిత్తూరు పార్లమెంట్ సభ్యులు**
**- పిల్లలందరూ నులి పురుగుల నిర్మూలన మాత్రలు తప్పక వేసుకోవాలి : జిల్లా కలెక్టర్**






**చిత్తూరు- సూర్యావాస్తవం:** ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. మంగళవారం చిత్తూరు నగరంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భం గా చిత్తూరు పార్లమెంటు సభ్యులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించారు. ఈ సంధర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ... 1-19 సం.లు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేముందు వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న తరువాత వేయాలని తెలిపారు. చిన్నపిల్లల్లో నులిపురుగుల సంక్రమణం వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషక లోపం కనిపిస్తాయని దీన్ని నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను వేసుకునేలా వైద్యఆరోగ్య శాఖ సిబ్బంధి, విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగడానికి వ్యక్తిగత పరిశుభ్రత ఎంతగానో తోడ్పడుతుందని, పిల్లలు నులిపురుగుల సమస్యలతో బాధ పడుతున్నట్లైతే బరువు తగ్గి వారి ఆరోగ్య ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారీన పడతారని దీనిని నివారించేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చేతులను శుభ్రంగా కడుక్కోవడం, తదితర అలవాట్లను చేసుకోవాలన్నారు. ప్రతి 1-19 సంవత్సరాల వయస్సు వారికి మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండజోల్ మాత్రను నమలి మింగించాలని, వ్యక్తిగత పరిశుభ్రత గ్రామీణ ప్రాంతంలోని హాస్టల్ విద్యార్థుల్లో అవగాహన లేకపోవడం వల్ల కడుపులో (కొంకి పరుగులు, బద్దె పురుగులు, గుండ్రని పురుగులు, నులి పురుగులు) గా ఏర్పడి కడుపునొప్పి, బేదులు వచ్చే ప్రమాదం ఉంది.కావున విద్యార్థులందరూ తప్పకుండా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని నులిపురుగుల రహిత సమాజం గా తీర్చిదిద్దాలని, కౌమారదశ బాలికలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, రుతుస్రావ పరిశుభ్రత పాటించినట్లయితే రక్తహీనతను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు.
అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్మీడియట్, బడి బయట పిల్లలు మొత్తం పాఠశాలలు/ విద్యార్థులు :- 5466/ 36,3888 మంది విద్యార్థులకు మాత్రలు వేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సిడిపిఓలు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతుందనన్నారు. మొదటి రోజు నేడు (17 వ తారీఖున) 96.4శాతం పూర్తి అయిందని, మిగిలిన శాతం 25వ తారీఖున మాపప్ కార్యక్రమంలో పూర్తి చేయాలి. తద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఐ. ఓ డాక్టర్ హనుమంతరావు, మాజీ ఎంఎల్‌సి, మేయర్ దొరబాబు, కటారి హేమలత, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జేసీ విద్యాధరి



**బంగారుపాళ్యం - సూర్యవాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యా దారి ఆకస్మికంగా మంగళవారం ఉదయం 9 గంటలకు తనిఖీ చేశారు. హాస్పిటల్లో పరిశుభ్రతను పాటించాలని, నిరుపయోగంగా ఉన్న వస్తువులను పక్కకు తీసివేయాలని, ఉప యోగంలో లేని అంబులెన్స్ చాలా రోజులుగా హాస్పటల్లో ఉండనాన్ని చూసి గమనించిన ఆమె ఇలాంటి వాహనాలు ఇక్కడ ఉండరాదని హాస్పిటల్స్ సిబ్బందికి సూచించారు. అలాగే హాస్పిటల్లో ఆక్సిజన్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో వాటిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని వెంటనే వాటిని ఉపయోగంలో ఉంచాలని ఆమె డాక్టర్ శిరీష కు సూచించారు. గత ప్రభుత్వంలో నిర్మించిన నూతన భవనాన్ని, వెంటనే అమల్లోకి తేవాలని హాస్పటల్ ను వెంటనే పునః ప్రారంభించాలని అక్కడికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ తెలిపారు. అలాగే ట్రిబుల్ ఐటీ కి కూడా పరిమిషన్ ఇప్పించాలని పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ జేసీ విద్యాధరిని కోరారు. ఎన్ హెచ్ రోడ్డు హైవేలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండటంతో వీటిపై త్వరలో ఎస్పీని కలవనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. కార్యక్రమంలో పలమనేరు ఆర్డిఓ మనోజ్ కుమార్, మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో శంకరయ్య, ఎంఈఓ వన్ పి.నాగేశ్వరరావు, టూ రమేష్ బాబు, విద్యుత్ ఏఈ రామిరెడ్డి,అధికార సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసులు,హెడ్ కానిస్టేబుల్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి అడుగు.. స్వచ్ఛత వైపు..

**- చిత్తూరు నగర పాలకలో స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ..**

**చిత్తూరు- సూర్యావాస్తవం:** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని.. ప్రతి అడుగు స్వచ్ఛత వైపు వేయాలని నగర మేయర్ ఎస్. అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహీ సేవ-2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరపాలక కార్యాలయ ఆవరణంలో అధికారులు, నగరపాలక ఉద్యోగులు "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తాము ఉండే పరిసరాలను, తమ ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి.. పదేళ్లు పూర్తయిన సందర్భంగా స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని.. ఇందులో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోనూ అక్టోబర్ రెండో తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమాల్లో నగరపాలక అధికారులు, ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులు, నగర ప్రజలు, యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత అంశంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఈ సందర్భంగా నగరపాలక అధికారులు, ఉద్యోగులు, వార్డు పర్యావరణ పారిశుధ్య కార్యదర్శులు "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేశారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు పాల్గొన్నారు.

# 19న బంగారుపాళ్యంలో మంత్రి నారా లోకేష్ పర్యటన

**బంగారుపాళ్యం- సూర్యవాస్తవం**
చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం లో ఈనెల 19వ తేదీన గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటిం చనున్నట్లు, ఏర్పాట్లపై పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యంలో ఒక్క రోజు నారా లోకేష్ పర్యటిస్తారు. మంత్రి కార్యక్రమాలకు సంబంధిం చిన అన్ని ఏర్పాట్లను పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్, చిత్తూరు జిల్లా కలెక్టర్




సుమిత్ కుమార్ పరిశీలిం చారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే మురళీ మోహన్, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జరుగుతున్న ఏర్పాట్లపై అధికారుల తో సమీక్ష నిర్వహించారు. దీనిపై తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్. పి.జయ ప్రకాష్ నాయుడు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశమై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన సూచించారు.

## ఉచిత కంటి అద్దాల పంపిణీ



**శాంతిపురం-సూర్యవాస్తవం:** శాంతిపురం మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు సచివాలయంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షులు జయరాజ్ కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం గత నెల ఆగస్టు 25 వ తేదీన కంటి వెలుగు కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 525 మందికి కంటి పరీక్షల నిర్వహించారు అందులో 352 మందికి కంటి అద్దాలను అందించారు, కంటి శుక్లాలు ఉన్న 91 మందికి స్థానిక పీ. హెచ్.సిలో ఆపరేషన్ చేయునున్నట్లు వైద్యాధికారులు తెలియజేశారు, మంగళవారం గ్రామ సచివాలయంలో స్థానిక నేతలు అధికారులు కంటి పరీక్ష చేసుకున్న వారికి అద్దాలను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, గ్రామ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్,కార్యదర్శి వనిత,వార్డు సభ్యులు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నేతలు జయరాజ్, ఆర్.జి.మణికుమార్, బసవరాజు, వాజిద్, మురళి, రామన్న, పురుషోత్తం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదినాన సేవా కార్యక్రమాలు



**చిత్తూరు- సూర్యా వాస్తవం:** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా చిత్తూరు నగరంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జగదీశ్వర్ నాయుడు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ 2047 సంవత్సరం కల్లా భారతదేశాన్ని నంబర్‌వన్ దేశంగా తీర్చిదిద్దేందుకు భారత ప్రధాని కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యువత రాజకీయాల్లోకి వచ్చి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అటూరి శ్రీనివాసులు, సెంట్రల్ మండ లాధ్యక్షుడు షణ్ముగం, నాయకులు గోకుల్ యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి కాలినడక భక్తులకు అన్నదానం



**చిత్తూరు- సూర్య వాస్తవం :** శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదానం చారిటబుల్ ట్రస్ట్ చిత్తూరు వారి ఆధ్వర్యంలో పెరటాసి నెల సందర్భంగా శ్రీవారి భక్తులకు తిరుమల నడకదారి భక్తులకు చిత్తూరు కట్టమంచి నందు శాంతా రఘురామన్ కళ్యాణ మండపం ఎల్.జి.బిలో 17-09-2024 నుంచి. 16-10- 2024 తేదీ వరకు భక్తులకు అన్నదానం విడిది కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రారం భోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా చెరుకూరి వసంత్ కుమార్, ట్రస్ట్ సభ్యులచే ప్రారంభించారు.

## ముంగరమడుగు పంచాయతీలో శరవేగంగా కాలువ పనులు

**బంగారుపాళ్యం - సూర్యవాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ముంగరమడుగు పంచాయ తీలో పారిశుద్ధ్యం మెరుగుగా ఉండాలనే ఉద్దేశంతో, ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండాలని పంచాయతీ సెక్రెటరీ జ్యోత్స్న ఆధ్వర్యంలో రెండు రోజులుగా కాలువ పూడిక తీత పనులు శరవేగంగా సాగుతున్నాయి. అలాగే ఇందుకు సర్పంచ్ కూడా సహకరిస్తూ పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని స్థానిక సర్పంచి ఎన్. కుమారి తెలియజేశారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్త తీసుకున్న పంచాయతీ సెక్రటరీ జోష్నాకు కృతజ్ఞతలు తెలిపారు.



# 'జీబ్రా' మోషన్-పోస్టర్ విడుదల



ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్.పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఈ రోజు, మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తూ మోషన్ పోస్టర్‌తో రిలీజ్ చేశారు, మూవీ రిలీజ్ డేట్‌ని కూడా అనౌన్స్ చేశారు. మోషన్ పోస్టర్ సత్యరాజ్, సత్య అక్కల, జెన్నిఫర్ పిసినాటో, సునీల్, ప్రియా భవానీ శంకర్, డాలీ ధనంజయ, సత్య దేవ్‌లని పరిచయం చేసింది. ప్రతి పాత్రను ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ తో ప్రజెంట్ చేశారు. మోషన్ పోస్టర్ చాలా క్యురియాసిటీని పెంచింది. చివరి ఫ్రేమ్‌లలో మొత్తం నటీనటులు కనిపిస్తున్నారు. మోషన్ పోస్టర్‌లో కాయిన్ తిప్పడం, కరెన్సీ నోట్లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుండి కారు దూకడం వంటి ఎక్సయిటింగ్ డైనమిక్ ఎలిమెంట్స్ క్రియేటివ్ గా ప్రజెంట్ చేశారు. రవి బస్రూర్ అందించిన ఇంటెన్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ థ్రిల్ ని మరింత పెంచింది. ఈ మైండ్ బ్లోయింగ్ మోషన్ పోస్టర్ ద్వారా జీబ్రా అక్టోబర్ 31న అన్ని దక్షిణ భారత భాషల్లో,హిందీలో థియేటర్లలోకి రానుందని అనౌన్స్ చేశారు. ఈ రిలీజ్ డేట్ ఈ దీపావళి మరింత స్పెషల్ వుండబోతోందని ప్రామిస్ చేస్తోంది.



## డాన్ పిక్చర్స్‌లో 'డి 52'

వరుస సినిమాలతో బిజీగా ఉన్న ధనుష్ కెరీర్‌లో 52వ సినిమా రానుంది. ఈ చిత్రానికి తానే దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాను ఆకాష్ బాస్కరన్, డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ మేరకు ఒక పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 'డాన్ పిక్చర్స్ బ్యానర్ లో రానున్న మొదటి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను ప్రకటించడానికి సంతోషిస్తున్నాము, ఇది మా ప్రొడక్షన్ హౌస్‌కి ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులను అలరించడానికి, ధనుష్ ఫ్యాన్స్‌కు వినూత్నమైన కంటెంట్‌ను రూపొందించడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ అద్భుతమైన అవకాశం ఇచ్చినందుకు మేము ధనుష్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాము' అని నిర్మాత ఆకాష్ భాస్కరన్ తెలిపారు.



## కాంచన-4లో పూజాహెగ్డే

రాఘవ లారెన్స్ కథానాయకుడిగా వచ్చిన 'కాంచన' సిరీస్‌లో భాగంగా నాలుగో భాగం తెరకెక్కుతుంది. ఇందులో హీరోయిన్‌గా పూజాహెగ్డే నటించే అవకాశాలున్నాయి. ఈ మేరకు సంప్రదింపులుజరుపుతున్నామని చిత్ర యూనిట్ ప్రకటించింది. 'కాంచన-4 స్క్రిప్ట్ ఇప్పటికే సిద్ధమైంది. గోల్డ్‌మైన్స్ సంస్థ నిర్మాణానికి ముందుకువచ్చింది. ముందుగా మృణాల్‌ఠాకూర్, మాళవిక మోహనన్ పేర్లు వినిపించినప్పటికీ తాజాగా పూజాహెగ్డే వైపే మొగ్గుచూపుతున్నట్లుగా సమాచారం. లారెన్స్ 'హంటర్' చిత్రాన్ని కూడా ఇదే సంస్థ నిర్మిస్తోంది.





# విజేత భారత్

### - ఆసియా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో చైనాపై గెలుపు
### - ఐదోసారి ట్రోఫీ చేజిక్కించుకొని నయా చరిత్ర




**హులున్‌బెయిర్(చైనా):** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ మరోసారి చేజిక్కించుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో భారత్ 1-0తో ఆతిథ్య చైనాపై విజయం సాధించింది. ఫైనల్లో జుగ్‌రాజ్ సింగ్ నాల్గో క్వార్టర్‌లో గోల్‌ను చేయడంతో టీమిండియా ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వకుండా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని బృందం కప్‌ని సొంతం చేసుకుంది. ఆసియా ఛాంపియన్స్ హాకీ టైటిల్‌ని భారత్ ఇప్పటి వరకు ఐదుసార్లు నెగ్గింది. ఆ తర్వాత పాక్ మూడుసార్లు ట్రోఫీని కైవసం చేసుకుంది. 2021లో దక్షిణకొరియా టైటిల్‌ని నెగ్గింది. చైనా ఫైనల్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. టోర్నీ చరిత్రలోనే తొలిసారిగా అత్యుత్తమంగా ఫైనల్‌కు చేరింది. భారత్ గ్రూప్ దశలో జపాన్‌ను 5-1 తేడాతో ఓడించింది. చైనాను 3-0, మలేషియాపై 8-1, దక్షిణ కొరియాను 3-1తోపాటు పాకిస్థాన్‌పై ఉత్కంఠ పోరులో 2-1 తేడాతో విజయం సాధించింది. ఇక సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై 4-1 తేడాతో విజయం సాధించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారతజట్టు చరిత్రలో తొలిసారిగా వరుసగా రెండుసార్లు టైటిల్స్‌ను నిలబెట్టుకుంది. గతేడాది చెన్నైలో జరిగిన ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ 4-3 గోల్స్‌తో మలేషియాను ఓడించింది. గతంలో 2021, 2016లో భారత్ ట్రోఫీని నెగ్గింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఏడు గోల్స్‌తో పోటీలో అత్యధిక గోల్స్ చేసిన రెండో ఆటగాడిగా నిలువగా.. దక్షిణ కొరియాకు చెందిన యాంగ్ జి-హున్ అగ్రస్థానంలో నిలిచాడు.

### ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ అవార్డులు..

**అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడు : యంగ్ జిహున్(9గోల్స్) కొరియా**

**ప్రామిసింగ్ గోల్‌కీపర్ ఆఫ్ ది టోర్నమెంట్ : కిమ్ జిహాన్(కొరియా)**

**అత్యుత్తమ గోల్ కీపర్ ఆఫ్ ది టోర్నమెంట్ : వాంగ్ కియు(చైనా)**

**రైజింగ్ స్టార్ ఆఫ్ ది టోర్నమెంట్ : హనన్ షాహిద్(పాకిస్తాన్)**

# మహిళా క్రికెటర్లకు ఐసిసి గుడ్‌న్యూస్

### టి20 ప్రపంచ కప్‌లో పురుషులతో సమానంగా ప్రైజ్‌మనీ

**దుబాయ్:** టి20 మహిళల ప్రపంచకప్ ప్రైజ్ మనీ విషయంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెలలో యుఎఇ వేదికగా జరగనున్న మహిళల టి20 ప్రపంచకప్‌లో పురుష క్రికెటర్లతో సమానంగా ప్రైజ్‌మనీ అందజేయనున్నట్లు ప్రకటించింది. దీంతో టి20 టైటిల్‌ని నెగ్గిన జట్లు 23.40లక్షల అమెరికన్ డాలర్లు ప్రైజ్‌మనీ దక్కనున్నది. అంటే భారతీయ కరెన్సీలో దాదాపు 19.60కోట్లు. గతేడాది దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన మహిళల టి20 ప్రపంచకప్ నెగ్గిన జట్టుకు రూ.8.37కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. ఈ ఏడాది అమెరికా, వెస్టిండిస్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియా పురుషుల జట్టుకు రూ.23.40లక్షల అమెరిన్ డాలర్ల ప్రైజ్‌మనీ లభించిన విషయం తెలిసిందే. తాజాగా జరిగే మహిళల టి20 విజేతకు సైతం అంతే మొత్తంలో ప్రైజ్‌మనీ దక్కబోతుంది. గతేడాదితో పోలిస్తే ప్రైజ్‌మని 134శాతం పెరిగింది. ఐసిసి జూలై 2023లో జరిగిన ఐసిసి వార్షిక సమావేశంలో ప్రైజ్‌మనీపై నిర్ణయం తీసుకుంది. ఐసిసి తాజా నిర్ణయంతో క్రికెట్ వరల్డ్ కప్‌లో మెన్స్, వుమెన్స్ జట్టుకు సమానంగా ప్రైజ్‌మని ఇచ్చే తొలి క్రీడగా క్రికెట్ నిలిచింది. త్వరలో జరగనున్న మహిళల టి20 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టుకు ఇప్పుడు 1.7 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే రూ.14.24కోట్లు దక్కనుంది. గతంలో రన్నరప్‌కు రూ.4.18కోట్లు దక్కేది. రన్నరప్ ప్రైజ్ మనీ సైతం 134 శాతం పెరగడం విశేషం. సెమీఫైనల్స్‌లో ఓడిన జట్లకు, గ్రూప్ దశలో నిష్క్రమించిన జట్లకు సైతం ప్రైజ్‌మనీని ఐసిసి పెంచింది. ఇక షార్జా వేదికగా అక్టోబర్ 3నుంచి మహిళల టి20 ప్రపంచకప్ జరగనుంది.

# అత్యుత్తమ ఆటగాళ్ల రేసులో హర్మన్‌ప్రీత్, శ్రీజేశ్

### - ఎఫ్ఐహెచ్ అవార్డులకు నామినేట్

**లాసన్నె:** భారత హాకీజట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, మాజీ గోల్‌కీపర్ పిఆర్ శ్రీజేశ్ అత్యుత్తమ ఆటగాళ్లకు నామినేట్ అయ్యారు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య(ఎఫ్ఐహెచ్) పురుషుల 'ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు' లకు ప్రకటించిన జాబితాలో వీరు చోటు దక్కించుకున్నాడు. ఆటగాళ్ల జాబితాలో హర్మన్‌ప్రీత్‌సింగ్‌కు చోటు దక్కగా.. గోల్‌కీపర్ల కోటాలో పిఆర్ శ్రీజేశ్‌కు చోటు దక్కింది. అత్యుత్తమ ఆటగాళ్లకు నామినేట్ అయిన వారిలో థర్రీ బ్రింక్‌మన్(నెదర్లాండ్స్), జో డీ మోల్(నెదర్లాండ్స్, హానర్స్ ముల్లర్ (జర్మనీ), జచ్ వల్లెస్ (ఇంగ్లండ్) కూడా ఉన్నారు. ఇక పిఆర్ శ్రీజేశ్‌తోపాటు పిర్మిన్ బ్లాక్ (నెదర్లాండ్స్), లూయిస్ కాల్జాడో (స్పెయిన్), జీన్ పాల్ డాన్బెర్గ్ (జర్మనీ), టోమస్ శాంటియాగో(అర్జెంటీనా)ల నుంచి పోటీ ఉంది. పారిస్ ఒలింపిక్స్‌లో భారత హాకీజట్టు కాంస్య పతకం చేజిక్కించు కోవడంలో వీరిద్దరి పాత్ర కీలకమైన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కాంస్య పతక పోటీలో భారత్ 2-1గోల్స్ తేడాతో స్పెయిన్‌ను చిత్తుచేయడంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్, పిఆర్ శ్రీజేశ్ ముఖ్యపాత్ర పోషించారు. ఇక ఒలింపిక్స్‌లో 10గోల్స్ చేసిన ఆటగాడు హర్మన్‌ప్రీత్ మాత్రమే. గోల్‌కీపర్ పిఆర్ శ్రీజేశ్ గ్రేట్ బ్రిటన్‌తో మ్యాచ్ సందర్భంగా అమిత్ రోహిదాస్ రెడ్‌కార్డుకు గురై 10మందితో ఆటగాళ్లతో ఆడాల్సి వచ్చినా.. భారత గోల్‌పోస్ట్‌ముందు అడ్డు గోడగా నిలిచి టీమిం డియా గెలుపులో కీలకపాత్ర పోషించాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 4-2గోల్స్ తేడాతో షూటౌట్‌లో నెగ్గి సెమీస్‌కు చేరిన విషయం తెలిసిందే. 2024లో హాకీ టెస్ట్ మ్యాచ్‌లు, ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్, హాకీ నేషన్స్, ఒలింపిక్ క్వాలిఫయర్స్, ఒలింపిక్స్ గేమ్స్ సహా అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌ల డేటానుంచి అత్యుత్తమ ఆటగాళ్లను ఎంపిక చేయడం జరుగుతుంది. అక్టోబర్ 11 వరకు ఓటింగ్ వేసేందుకు ఆఖరు తేదీ కాగా.. జాతీయ జట్ల కెప్టెన్లు, కోచ్‌లు, జాతీయ సంఘాలు, అధికారులు, అభిమానులు, ఆటగాళ్ళ, మీడియా ఓటింగ్ వేసేందుకు అర్హులు.

# మందు బాబులకు ఫుల్ కిక్కు..

- మద్యం ప్రియులకు గుడ్ న్యూస్ చెప్పనున్న ఏపి సర్కార్
- ఇక అందుబాటులోకి పాత మద్యం బ్రాండ్లు....
- భారీగా తగ్గనున్న మద్యం ధరలు...?



**అనంతపురం క్రైం - సూర్యవాస్తవం:** ఇన్నాళ్లు మద్యం ధరలు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతున్న వారికి టిడిపి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుందా అంటే అవును అనే అంటున్నారు....2019 కంటే ముందు రాష్ట్రంలో అమలులో ఉన్న లిక్కర్ పాలసీనే తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోందనీ కొత్త పాలసీ అమల్లోకి వస్తే మందు బాబులకు ఇక ఫుల్ కిక్కు....మద్యం ధరలు భారీగా తగ్గించి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కంటే తక్కువగా మద్యం ధరలు ఉండేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందినీ ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న లిక్కర్ పాలసీని అధ్యయనం చేసి ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది..... ఎంతటి పాపులర్ బ్రాండ్ అయినప్పటికీ ఫుల్ బాటిల్‌ను వెయ్యిలోపే ధర నిర్ణయించే ప్రయత్నంలో ఉన్నారని తెలుస్తుంది... ఇప్పటికే తెలంగాణ నుంచి ఏపీకి మద్యం డంప్ అయ్యేది. ఒకవేళ ఇప్పుడు అక్కడి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీలో భాగంగా ఫుల్ బాటిల్‌ను వెయ్యిలోపే అందిస్తే ఇప్పుడు ఏపీ నుంచి తెలంగాణ దిగుమతి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వం హయాంలో సొంత మద్యాన్ని తీసుకొచ్చి ఎక్కువ ధరలకు విక్రయించారనే వాదనలు బలంగా ఉన్నాయి. దీంతో మద్యం ప్రియుల ఆరోగ్యం నాశనం కావడమే కాకుండా.. ధరలతో జేబులు ఖాళీ అయ్యాయి. మద్యం అలవాటు విడిచిపెట్టలేక చాలా మంది కుటుంబా లను నాశనం చేసుకున్నారనీ మద్యానికి బానిసై దెబ్బతిన్న కుటుంబాల వాదన. మరి ఇప్పుడు తగ్గనున్న ధరలకు మందుబాబులు చెలరేగిపోవడం ఖాయం..... ఇన్ని రోజులు మద్యం ప్రియులు పక్క రాష్ట్రాలకు వెళ్లి మద్యాన్ని కొనుగోలు చేసి తాగేవారు. చాలామంది పక్క రాష్ట్రాల మద్యాన్ని తెప్పించి అమ్మి సొమ్ములు చేసుకున్న వారు కూడా ఉన్నారు.. ఇక ఏపీలో ధరలు తగ్గితే ఇటు కర్ణాటక అటు తెలంగాణ రెండు రాష్ట్రాల మద్యం ప్రియులు ఏపీలో వచ్చి తాగాల్సిందేనని అంటున్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



**రాప్తాడు-సూర్యవాస్తవం:** రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు అనంత పురం రాప్తాడు రూరల్ మండలాల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్రీడల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించామని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సాంబశివుడు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యా శాఖ అధికారిని వరలక్ష్మి మండల విద్యాధికారి మల్లికార్జున హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు క్రీడలకు సంబంధించిన విషయాలపై చర్చించామన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులకు మంచి సలహాలు సూచనలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎన్. కేశవమూర్తి, బి.రాజశేఖర్ రెడ్డి, సిరాజ్, ముస్తఫా, సునీత, జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు గురుమోహన్ రక్తదానం



**మైదుకూరు -సూర్య వాస్తవం:** మైదుకూరు మునిసిపాలిటీ బాలాజీ నగర్ కు చెందిన చొక్కం పద్మావతి (57)అనే మహిళ ఇటీవల నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఆసు పత్రిలో చేరింది.వైద్యులు పరీక్షించి రక్తం తక్కువగా వుందని అత్యవసరంగా రక్తం ఎక్కించాలని చెప్పారు. పద్మావతి కుమారుడు చొక్కం నరసింహులు ఎపాజిటివ్ రక్తం కోసం సహాయ సేవాసంస్థ చైర్మన్ కోటయ్యగారి గురు మోహన్ కు విషయం చెప్పగా ఆయన వెంటనే స్పందించి మంగళవారం ఆసుపత్రి కి వెళ్లి మధ్యాహ్నం రెండు గంట లకు రక్తదానం చేసారు. రోగి బంధువులు గురు మోహన్ ను అభినందించారు.

## నులిపురుగుల నివారణ ఆరోగ్య దాయకం



**నార్పల - సూర్యవాస్తవం:** చిన్నారులకు నులిపురుగుల నివారణ ఆరోగ్యదా యకమైన ప్రక్రియ అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ తెలిపారు. మండల కేంద్రమైన నార్పలలో మంగళ వారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఎంఎల్‌హెచ్‌పీ భార్గవి ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమ నిర్వహించారు.నార్పల సచివాలయం పరిధిలోని పలు పాఠశాలలలో అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు, విద్యార్థులకు నులిపురుగుల మాత్రల పంపిణీ చేపట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు కడుపులో నులిపురుగులు వల్ల ఆరోగ్య సమస్యలతో సతముతరన్నరు.వారిలో ఎదుగుదల సక్రమంగా ఉండదన్నారు.డివార్మింగ్ మాత్రలు వేయడంవల్ల ఆరోగ్యం మెరుగవుతుంది అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజప్ప,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన సుగువాసి సుబ్రహ్మణ్యం......



**కడప - సూర్య వాస్తవం ప్రతినిధి:** విద్యా శాఖా మాత్యులు నారా లోకేష్ బాబు ని కలిసిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి సుబ్రహ్మణ్యం .అధిష్ఠానం పిలుపు మేరకు అమరావతి వెళ్లిన సుగవాసి సుబ్రమణ్యం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ని కలిసి రాజంపేట కు సంబంధించిన అన్ని విషయాలు వివరంగా మాట్లాడారు. సానుకూలంగా స్పందించారు.

## కిందపడి వ్యక్తి మృతి



**నార్పల-సూర్య వాస్తవం :** మండల పరిధిలోని పులసల నూతల గ్రామంలో మంగళవారం బాల ముని స్వామి(73) మృతి చెందినట్లు నార్పల పోలీసులు తెలిపారు.పులసల నూతల గ్రామానికి చెందిన బాల ముని స్వామి తన ఇంటి వద్ద క్రిందపడడంతో తలకు వెనుక వైపున గాయం కావడంతో మృతి చెందాడని భార్య లక్ష్మీదేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పరీక్ష నిమిత్తం అనంతపురం సర్వజన వైద్యశాలకు తరలించినట్లు నార్పల పోలీసులు తెలిపారు.

## ఓజోన్ పొర పరిరక్షణతోనే జీవరాశి మనుగడ



**ప్రొద్దుటూరు-సూర్యవాస్తవం:** ఓజోన్ పొర పరిరక్షణ తోనే జీవరాశి మనుగడ సాధ్యమని కౌశల్ జిల్లా సమన్వయకర్త విజయ మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఓజోన్ పొర పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా తాళ్లమాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (ఆప్ కాస్ట్) మరియు పాఠశాల విద్యా శాఖ కడపట జిల్లా వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో గొడుగులతో పురవీధులలో ర్యాలీ చేపట్టారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు ఎం రఘు రామయ్య అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రకృతి లోని సమతుల్యతను కాపాడాలని, ఓజోన్ ను నాశనం చేసే పదార్థాలను తక్కువగా విడుదల చేయాలనే అంశాన్ని అందరికీ విద్యార్థులు తెలపాలన్నారు. మొక్కలు ఎంత ఎక్కువగా పెంచితే అంతగా పర్యావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు.

మొక్కలు విరివిగా పెంచడం వలన నాటిన మొక్కలు పెద్దవై వాటి వలన అనేక శుభ పరిణామాలు కలుగుతాయన్నారు. జిల్లా సైన్స్ సమన్వయకర్త డి వి సుబ్బా నాయుడు మాట్లాడుతూ ఓజోన్ సహజంగా విష వాయువు అయిన అతినీల లోహిత కిరణాలను జీవరాశిపై పడకుండా చేసి కాపాడుతుందన్నారు. కావున ఓజోన్ ను కాపాడుకుంటే మానవ మనుగడ కొనసాగుతుంద న్నారు. కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు వెంకట రమణ మాట్లాడుతూ రేపటి పౌరులైన విద్యార్థులు ఓజోన్ పరిరక్షణను ఒక లక్ష్యంగా స్వీకరించాలన్నారు. హిందీ ఉపాధ్యాయులు నాగ భూషణం మాట్లాడుతూ ప్రకృతిలోని సమతుల్యతను దెబ్బతీయకుండా మానవుడు ప్రవర్తించినపుడే ఓజోన్ పొర క్షీణత తగ్గుతుందని, ఫ్రిజ్లు, ఏసీల వలన ఉత్పత్తయ్యే క్లోరో, ఫ్లోరో కార్బన్ల వలనే ఓజోన్ క్షీణిస్తుందని, కావున వీటి విడుదలను తగ్గించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రఘు రామయ్య మాట్లాడుతూ ఓజోన్ దినోత్స వం జరపడం ఎంతో సంతోషకరమైన విషయమని, మనిషి అత్యాశ, పర్యా వరణంపై అవగాహన లేకపోవడం వలన ఈ సమస్య ఉత్పన్న మైందని, రావున విద్యార్థులు భవిష్యత్తును మరింత జాగరూకతతో ఓజోన్ పొర క్షీణత పెరగ కుండా చూసుకోవా లన్నారు. చెట్లను పెంచి భూతాపాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓజోన్ క్షీణతపై వివిధ రకాల సమాచారం కలిగిన చార్టను విద్యార్థులు ప్రదర్శన చేసి వివరించారు. పాఠశాల సభలో పాల్గొన్న వారిచే ఓజోన్ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, డిబేట్ పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, నూరుద్దీన్, శివ ప్రతాప్, వెంకట్ నాయక్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌ని విశ్వగురుగా నిలిపిన ప్రధాని మోదీ

- బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి



**ప్రొద్దుటూరు - సూర్యవాస్తవం:** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత్ ని విశ్వగురుగా నిలపడంలో సఫలీకృతులు అయ్యారని బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమ నందు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ పాల్గొని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో 64 మంది రక్తదానం చేసినట్లుగా తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల మోడీ పాలనలో భారతదేశం అవినీతి రహితంగా, కుంభకోణాల రహిత దేశంగా ఆవిర్భవించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, అవినీతి రహితంగా లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేసేందుకు జన్ దన్ యోజన ప్రవేశ పెట్టారని, మహిళల ఆత్మగౌరవం కాపాడటం కోసం, బహిరంగ మల విసర్జన వలన వచ్చే జబ్బుల నుండి కాపాడుకునేందుకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేశారని వివరించారు. అనంతరం బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ యువత రాజకీయం లోకి ప్రవేశించాలని, సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలని తెలిపారు. బీజేవైఎం జిల్లా సెక్రెటరీ పృధ్వి నారాయణ మాట్లాడుతూ కార్యక్రమంలో మొదటగా రక్తదాన శిబిరాన్ని తనతోనే ప్రారంభిస్తారని ఆయన రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి విజయలక్ష్మి , జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా పార్లమెంటరీ ఇంచార్జ్ బొమ్మన సుబ్బ రాయుడు, టౌన్ ప్రెసిడెంట్ వరప్రసాద్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవిశంకర్ ,రాష్ట్ర ఈబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గురు ప్రసాద్,కిరణ్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎంపీ





**మైదుకూరు -సూర్యవాస్తవం:** ఒకరు మైదుకూరు ఎమ్మెల్యేగా, మరొకరు ఏలూరు ఎంపీగా ఏకకాలంలో ఎన్నికైన అబ్బా కొడుకులు మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, మొట్ట మొదటిసారిగా తమ సొంత మండలం బ్రహ్మంగారి మఠానికి అడుగుపెట్టిన శుభ సందర్భంలో... ఘనంగా స్వాగతం పలికిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడిలో స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయ అధ్యక్షులు పూజారులు భక్తులు వీరబ్రహ్మేంద్ర స్వామి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకి ఎంపీకి అందించి సన్మానించి జరిగింది. తెలుగుదేశం పార్టీ శ్రేణులు. ఆలయ మర్యాదలతో బ్రహ్మంగారిని దర్శించుకున్న అనంతరం. బ్రహ్మంసాగర్ జలాశయం ఎడమ కాలువ నుండి 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగింది. అనంతరం మైదుకూరు నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు చేయూత




**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందుగల గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా. పి దస్తగిరి రెడ్డి సారథ్యంలో శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ సెంటర్ శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ సంయుక్త నిర్వహణలో విజయవాడ నగర వరద బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి పది కేజీల చొప్పున1000 కుటుంబాలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోడ్లు భవనాల రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. విజయవాడ నగరం నందలి 54 వ డివిజన్ పంజా సెంటర్ నందు పంపిణీ చేశారు దీనితోపాటు సీఎం ముఖ్యమంత్రి సహాయ నిధికి2,50,000 రూపాయలు చెక్కు రూపంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు విజయవాడ నగర వరద బాధితుల సహాయార్థం వారి బృందం తమవంతుగా పేదవారికి సహాయం చేయాలని సేవా దృక్పథంతో వారు ఇక్కడికి విచ్చేసి నిత్యవసర వస్తువులలో భాగమైన బియ్యమును పంపిణీ చేయడం అభినందనదాయకం.దీంతోపాటు వారి స్వగ్రామమైన మంగపల్లి నందు కూడా మెడికల్ క్యాంపు ద్వారా వారి సేవలు నిర్వహిస్తున్నారు. అని వివరిస్తూ బాధితులకు బియ్యం పంపిణీ చేశారు. న్యాయశాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం నుండి గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరి రెడ్డి యొక్క ఆధ్వర్యంలో వారి కుమారులు పి మౌలాలి రెడ్డి షేక్షావల్లి రెడ్డి ఈ కార్యక్రమంలో వరద బాధితుల సహాయార్థం వారి బృందం 54 డివిజన్ పరిధిలోని పంజా సెంటర్ నందు వరద బాధితులకు సహృదయంతో బియ్యం పంపిణీ చేయడం వారి సేవా దృక్పథం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలిరెడ్డి , షేక్షావలి రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ టిడిపి కార్య నిర్వహణ అధికారి ఎస్ ఎం బేగ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవాలో భాగస్వాములు కండి

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులచే స్వచ్ఛతా హి ప్రతిజ్ఞ చేయించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మన చుట్టూ పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతు బాధ్యతగా స్వీకరించా లన్నారు. నీరు నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి వాటిని పరిశుభ్రం చేయడంతోపాటు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవా లన్నారు. ఇక్కడ చెత్త వెయ్యరాదన్న భావన అందరిలో కలిగేలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావా లన్నారు. షాపింగ్ కాంప్లెక్సులు, దుకాణాలు, రోడ్లపై చెత్త వేయడం, ఇళ్లలోని చెత్తను శుభ్రపరిచి కాలువల్లో వేయడం మానుకోవాలని ఆమె తెలిపారు. రహదారులు, మురికి కాలువలు శుభ్రం చేసేందుకు పారిశుధ్య సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని వాళ్ళ ఆరోగ్య రక్షణకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్పు చేసేందుకు ప్రజలు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు, ఎకో టూరిజం ప్రదేశాలు ఉన్నాయని,ప్రక్క రాష్ట్రాల నుంచి నంద్యాల జిల్లాకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదం, ఆనందంగా కలిగించేలా స్వచ్ఛతను పాటించాలని జిల్లా ప్రజలను కలెక్టర్ సూచించారు.

# నిరుపేదల సొంతంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి సెప్టెంబర్ 17:** నిరుపేదల సొంతింటి కలలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భువనేశ్వర్ నుంచి పి ఎం ఏ వై గ్రామీణ్ మరియు అర్బన్ కు సంబంధించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 విధివిధానాలను ప్రారంభించిన భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి వర్చువల్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశంలోని గ్రామీణ మున్సిపల్ ప్రాంతాలు మరియు అర్బన్ డెవలప్మెంట్ ప్రాంతాలలో 2023 24 సంబంధించి నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఒక కోటి కొత్త ఇండ్లకు భువనేశ్వర్ నుండి ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. అలాగే ప్లస్ 2024 యాప్ ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. వర్చువల్ సమావేశం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జారీచేసిన నూతన విధివిధానాలను ప్రతి ఒక్కరు అవగాహన కలిగించుకోవాలన్నారు. ఇల్లులేని ప్రతి నిరుపేదకు ఒక గూడు ఏర్పాటు చేయడం మనందరి బాధ్యత అన్నారు. జిల్లాలో ఇప్పటికే గృహాలు మంజూరైన వారందరూ త్వరగా ఇళ్లను పూర్తిచేసుకునేలా గృహ నిర్మాణ శాఖ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న కాలనీలలో మౌలిక సదుపాయాలన్నింటిని కల్పించాలన్నారు. సొంత ఇంటిలో ప్రతి కుటుంబం ఆనందంగా జీవించేలా అన్ని సౌకర్యాలు సమన్వయంగా పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం తుది దశలో ఉన్న గృహాలన్నింటిని త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి పత్రాలు పంపిణీ చేశారు.

# ప్రతి విద్యార్థిచే ఆల్బెండజోల్ మాత్రలు మింగించండి

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల-సూర్య వాస్తవం ప్రతినిధి:** జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజల్ మాత్రలను మింగించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా 1-19 సంవత్సరాల విద్యార్థులందరి చేత విద్యార్థుల చేత నులిపురుగుల నివారణ మాత్రలు ముగించాలని ప్రధానోపాధ్యాయాలను ఆదేశించారు. ఈరోజు మిస్సయిన విద్యార్థులకు ఈనెల 25వ తారీకు కచ్చితంగా నులి పురుగుల నివారణ మాత్రలను మింగించేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.నులిపురుగుల వల్ల జీర్ణాశయంలో కలిగే అనారోగ్య సమస్యలు, ముఖ్యంగా ఆడపిల్లల్లో వచ్చే రక్తహీనత గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కౌమార దశలో ఉన్న బాలికలలో వచ్చే రక్తహీనతకు ప్రధాన కారణం నులి పురుగులేనని వీటి నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గురువారం పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలను తప్పనిసరిగా మింగాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి అలవాట్లపై విద్యార్థులకు నేర్పించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వాస్థ జిల్లా ప్రోగ్రామ్ అధికారి కాంతారావు నాయక్ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి, డిప్యూటీ డీఈవో బ్రహ్మం, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిని రమ్యకృష్ణ,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అజ్మతుల్లా ఖాన్ సేవలు ప్రశంసనీయం





**పత్తికొండ-సూర్య వాస్తవం:** కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణానికి చెందిన చెమ్మనూరు గోల్డ్ లోన్ లో ఉద్యోగం చేసే యువకుడు అజ్మతుల్లా ఖాన్ మదరసా కు తనకు తోచినంత చెసే సేవలు ప్రశంసనీయమని మౌలానా ప్రశంసించారు. నెల నెల కొందరు యువకులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ యువకులకు సోమవారం నాడు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అజ్మతుల్లా ఖాన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ అజ్మతుల్లా ఖాన్ సేవలను కొనియాడారు. అజ్మతుల్లా మాట్లాడుతూ.... ముస్లింల సమస్యలను పరిష్కరించడానికి తాను సదా ముందు ఉంటానని, మదారసా కు ఏ సమస్య వచ్చినా తనకు తోచిన సాయం చేయడానికి కృషి చేస్తానన్నారు.

# ముగిసిన చౌడేశ్వరి దేవి జ్యోతుల మహోత్సవం



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పత్తికొండలోని స్థానిక కొత్తపేటలో కొలువుదీరినటువంటి చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతుల మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జ్యోతుల మహెూత్సవానికి సోలాపూర్ తాడిపత్రి కడప ప్రొద్దుటూరు కళాకారుల ఆధ్వర్యంలో జ్యోతుల మోసం అత్యంత అద్భుత భారతం గా సాగింది. ఈ జ్యోతుల మోసం పిలికించటానికి అనేక జిల్లాల నుంచి ఇక్కడి నుంచి పోయి అక్కడ స్థిరపడినటువంటి ప్రతి ఒక్కరు వచ్చి అమ్మవారి జ్యోతులను చూస్తే వాళ్లకు శుభం కలుగుతుందని వారి యొక్క ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో పత్తికొండ భక్తాదులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 19న ఆదోనిలో సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ సమావేశం

**పత్తికొండ-సూర్య వాస్తవం:** దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర బిందువుగా ఏర్పాటు కానున్న సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ కార్యాచరణ సమావేశం ఈనెల 19న ఆదోని పట్టణంలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సునీల్ కుమార్, జోనల్ కమిటీ కోశాధికారి గోవర్ధన్ నాయుడు, కమిటీ ఉపాధ్యక్షుడు సీమ రత్నం ఎడిటర్ రామాంజినేయులు, జిల్లా నాయకులు నాగలింగం, వీరేంద్రలు తెలిపారు. మంగళవారం వారు పత్తికొండలో విలేకరులతో మాట్లాడుతూ చిన్న పత్రికల సంపాదకులు, చిన్న మీడియా సంపాదకుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు "సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్" యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రంగా, దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్ర బిందువుగా సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ యూనియన్ కార్యాచరణ కోసం ఆదోని లో కర్నూలు జిల్లా ఎడిటర్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ కార్యాచరణ దేశం దశ దిశలా వ్యాపింప జేసే ప్రయత్నంలో భాగంగా ఈ గురువారం కర్నూలు జిల్లాలోని ఆదోని పట్టణంలో ఎడిటర్స్ ఫ్రెండ్లీ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి కర్నూలు జిల్లాలోని ఎడిటర్స్ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఆధ్యాత్మిక కేంద్రంలో అత్యంత కీలకంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ కార్యాచరణకు కలసి రావాలని పిలుపునిచ్చారు సమావేశానికి ముఖ్య అతిథులుగా సూర్యబెల్స్ ఎడిటర్ రాజా నరేశ్ కుమార్ యాదవ్, విజయసంకల్పం ఎడిటర్ ఎంపి ప్రసాద్, కడప చెన్నకేశవ రెడ్డిలు పాల్గొంటారని వారు తెలిపారు.

## ఘనంగా స్వచ్ఛతహి సేవా




**లక్కిరెడ్డిపల్లి-సూర్య వాస్తవం:** ప్రతి గ్రామంలోనూ స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అన్ని గ్రామాల్లో ఆయా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లి జెడ్పి హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మూడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య సిబ్బంది పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామ సర్పంచులు స్వచ్ఛతహి సేవా కార్యక్రమాల్లో పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, హెచ్ఎంలు వెంకటేశ్వర్లు, రమణమ్మ, మద్దిరేవుల సర్పంచ్ చంద్రమ్మ, పంచాయతీ కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి, రజనీష్ రెడ్డి, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



**పామిడి-సూర్య వాస్తవం:** పామిడి మేజర్ పంచాయతీ నందు భారతీయ జనతా పార్టీ పామిడి శాఖ ఆధ్వర్యంలో మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర దామోదర్ మోడీ జన్మదిన సందర్భంగా పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నందు సుమారు 300 మందికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతపూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు శతాధి వేడుకలు జరుపుకోవాలని ఆయు ఆరోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి ఎస్టీ మూర్ఛ జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్ నాయక్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి, మండల అధ్యక్షులు చౌహాన్ అంజి నాయక్. ఉపాధ్యక్షులు మల్లికార్జున ఆచారి, పామిడి యుమూర్చా మండల అధ్యక్షులు విష్ణుకాంత్. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శ్రీనివాసరావు. పత్రా శ్రీనివాసులు. చినరాయుడు సంజీవ. రామ్ నరేష్ . నక్క సురేష్. పి సురేష్ జనసేన మండల అధ్యక్షులు ధనుంజయ. ప్రధాన కార్యదర్శి శిక్షావలి. అనిల్. మురళి. హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక లక్ష్యాలను చేరుకోండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల-సూర్య వాస్తవం:** వంద రోజుల ప్రణాళికలో భాగంగా శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాలను అక్టోబర్ రెండో తేదీ లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 100 రోజుల ప్రణాళికల లక్ష్యాల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వందరోజుల ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖకు సంబంధించి 8 పారామీటర్లలో సేంద్రియ వ్యవసాయము, సీసీఆర్సీ కార్డ్స్, ఈ పంట నమోదు పూర్తయిందన్నారు. భారీ వర్షాలకు 17,523 ఎకరాలలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహార నివేదికలను ప్రభుత్వానికి పంపామన్నారు. 400 ఎకరాలలో గుర్తించిన పండ్ల తోటల పెంపకానికి చర్యలు తీసుకోవడంతోపాటు 57 ఆయిల్ ఫామ్ ప్లాంటును ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో ఉన్న పశు సంపదకు డీ వార్మింగ్, వ్యాక్సినేషన్ పూర్తయిందన్నారు. నిర్దేశించిన 650 మినీ గోకులం షెడ్లకు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. లీజులో ఉన్న 124 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, నాలుగు రిజర్వాయర్లలో చేపల పెంపక ఉత్పత్తికి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అటవీ ప్రాంతంలో వందరోజుల ప్రణాళికలో భాగంగా రిజర్వ్ ఫారెస్ట్ లో 1,83,600 మొక్కలను నాటామన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కనీస మరమత్తులకు అత్యవసర మరమత్తులకు 32 కోట్ల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామన్నారు. గత సంవత్సరం బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాలలో మండలాలలోని 11 గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసామని, ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి ఫారం పాండ్ తవ్వకాలకు చర్యలు తీసుకోవాలని గ్రౌండ్ వాటర్, డ్వామా అధికారులను ఆదేశించారు. పర్యాటకశాఖ ద్వారా తయారుచేసిన 7 సర్క్యూట్ల బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరులో 13వ శతాబ్దంలో నిర్మించిన సూర్యనారాయణ దేవాలయము, కొలనుభారతి దేవాలయాలకు సంబంధించిన ఫోటోల ప్రదర్శన కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద 4820 దరఖాస్తులను ఆమోద నిమిత్తం ప్రభుత్వానికి నివేదించామన్నారు. 111 పరిశ్రమలకు సింగల్ డెస్క్ విధానం ద్వారా అనుమతులు మంజూరు చేశామన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణకు గుర్తించిన లోపాలపై సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయాలని ఆమె సూచించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ద్వారా గ్రామీణ మరియు పట్టణ రోడ్ల మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో ప్రాంగణంలో ఇటీవలే మహిళా మార్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, 150 ఇళ్లకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓడిఎఫ్, ప్లస్ సర్వే 98.13 శాతం పూర్తయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని క్లియర్ చేసి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ వేణుగోపాల్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే స్వదేశానికి బాధితురాలు

## ప్రశంసలు అందుకున్న ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడు



**గాలివీడు-సూర్య వాస్తవం:** బాధితురాలి ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించి కేవలం 24 గంటల్లోనే స్వదేశానికి రప్పించేలా కృషి చేశారు. జిల్లా ఎస్.పి వి.విద్యాసాగర్ నాయుడు. వివరాల్లోకి వెళ్ళితే ఒమన్ దేశంలో ఉపాధి కోసం వెళ్లి ఇబ్బందులు పడుతున్న హసనాపురం షహీనను స్వదేశానికి సురక్షితంగా తీసుకొచ్చిన అన్నమయ్య జిల్లా ఎస్పీ వి. విద్యా సాగర్ నాయుడు. ఒమన్ కష్టాల నుంచి సురక్షితంగా స్వస్థలానికి చేరిన హసనపురం షహీన(30) పిల్లల వినతి పై జిల్లా ఎస్పీ స్పందించి సంబంధిత ఏజెంట్ తో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే బాధితురాలిని స్వదేశానికి రప్పించేలా చర్యలు చేపట్టారు. బతుకుదెరువు కోసం ఒమన్ వెళ్లి చిత్ర హింసలకు గురవుతున్న హసనాపురం షహీన కన్నబిడ్డల వేడుకోలుతో పోలీసుల సాయంతో మోక్షం లభించింది. తల్లి పడుతున్న మనోవేదనను తట్టుకోలేని బాధితురాలి ఇద్దరు పిల్లలు జిల్లా పోలీసు కార్యాలయంలో 10 న "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" లో జిల్లా ఎస్పీ గారిని వేడుకున్నారు. వారి వినతి పై తక్షణం స్పందించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ గారు ఒమన్ లో ఇబ్బందులు పడుతున్న బాధితురాలిని స్వదేశానికి రప్పించేందుకు విశేషంగా కృషి చేశారు. ఫిర్యాదు అందిన కేవలం 24 గంటల్లోనే బాధితురాలిని స్వదేశానికి రప్పించేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎస్పీ గారు తన సిబ్బందితో చేసిన ప్రయత్నాలు ఫలించడంతో సెప్టెంబర్ 11 న ఒమన్ నుండి బయలుదేరి 12 న బుధవారం షహీన సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం, పెద్దూరు గ్రామానికి చెందిన షహీన తన కుటుంబాన్ని పోషించేందుకు ఈ ఏడాది ఆగస్టు 25 న హైదరాబాద్ నుండి ఒమన్ కు బయలుదేరి 26 న ఒమన్ దేశానికి చేరింది. బిడ్డలు ఇద్దరినీ ఇంటి వద్దనే వదిలి తనవంతుగా కుటుంబానికి అండగా నిలిచేందుకు ఒమన్ దేశం వెళ్లింది. ఏజెంట్ మోసపూరిత వీసా తీయడం తో ఒమన్ దేశంలో తీవ్ర ఇబ్బందులకు గురైంది. ఒమన్ వారు తనను కొట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారని కన్నీటి పర్యంతమై వీడియో ద్వారా బోరున విలపించింది. ఆ వీడియో సోషల్ మీడియాలో అందరి హృదయాలను కలిచివేసేలా వైరల్ అయ్యింది. అంతేకాకుండా ఆమె ఇద్దరు పిల్లలు జిల్లా ఎస్పీ నీ కలిసి తల్లి పడుతున్న బాధను విన్నవించు కున్నారు. తీవ్ర కష్టాలలో ఉన్న మా తల్లిని రక్షించి మా ఇంటికి రప్పించేలా చూడాలని వేడుకున్నారు. దీంతో ఎస్పీ గారు స్పందించి ఆమెను ఒమన్ దేశానికి పంపిన ఏజెంట్ను పిలిపించి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఏజెంట్ ద్వారా కష్టాలలో ఉన్న షహీన ను ఇండియాకు రప్పించేందుకు చర్యలు చేపట్టారు. హసనపురం షహీన సురక్షితంగా స్వగ్రామానికి చేరడంతో హసనపురం షహీన కుటుంబీకులు ఆనందంతో జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం పోలీస్ శాఖకు రుణపడి ఉంటామన్నారు. జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి కేవలం 24 గంటల్లోనే స్వదేశానికి బయలుదేరేలా తీసుకున్న చర్యల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయులకు విద్యా మెళకువలు



**నార్పల సూర్య వాస్తవం:** మండలకేంద్రంలో నీ బాలుర పాఠశాలలో మంగళవారం విద్య మెళకువలు గురించి రీషోర్స్ పర్సన్స్ అవగాహనలు కలిగించారు. పాఠశాలల పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్పిలు హనుమంతు, మహబూబ్ భాషలు మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థిని గౌరవిస్తు బోధన జరగాలన్నారు. ప్రశంసలతో కూడిన బోధన అందించాలన్నారు. వివక్షత చూపరాదన్నారు. తరగతి గది బోధన పరిశీలకులు బోధించే ఉపాధ్యాయుడి పనితీరును అంచనా వేసే పలు అంశాల గురించి వెల్లడి చేశారు. విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులు తీర్చి దిద్దడానికి విద్య అధికారులు, తల్లితండ్రుల, ఉపాధ్యాయులు పరస్పర సహకారంతో ఉన్నతంగా ఎదిగేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు సునీత, శివశంకర్ రెడ్డి, శాంత ప్రకాష్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఉచిత కంటి పరీక్షలు



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి తెలిపారు.మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులందరికి, సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు.పలువురు విద్యార్థినుల దృష్టిలోపాలను వారికి తెలియజేస్తూ రిపోర్టులు అందించారు.అంతేకాక డాక్టర్ అగర్వాల్ ఐ ఆసుపత్రిలో అవసరమైన వారికి తక్కువ ధరలకు,ఉచితంగాను కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని ఇమాన్యుల్ తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వరద బాధితులకు బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆర్థిక చేయూత

**- ఎమ్మెల్యేకి 2 లక్షల 116 రూపాయలు చెక్కు అందజేత...**




**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** విజయవాడ వరద బాధితుల సహాయార్ధం మదనపల్లి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు 2 లక్షల 116 రూపాయలు చెక్కును మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడానికి పలు అసోసియేషన్లు,యూనియన్లు ముందుకు రావడం శుభపరిణామమన్నారు.భారీ వరదల కారణంగా విజయవాడ నగరంతోపాటు వేలాది గ్రామాలు జలమయం కావడం బాధకరమన్నారు.అనంతరం యూనియన్ అధ్యక్షులు జంగాల శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రమణ,కార్యదర్శి ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ వరదల కారణంగా వేలాది కుటుంబాలు సర్వం కోల్పోవడం తమను కలచివేసిందన్నారు.వరద బాధితులకు యూనియన్ ద్వారా రూ.2 లక్షల 116 రూపాయలు పోగు చేసి ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం సభ్యులు టైల్స్ నారాయణ,పి.వెంకట్రమణ,కొత్తిండ్లు రమణ,మల్లికార్జున, పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పతి తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై భర్త హత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం**

భార్యపై భర్త కత్తితో పొడిచిన హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మంగళవారం మదనపల్లిలో జరిగింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు.. మదనపల్లె పుంగనూరు రోడ్డు లోని భజనకొండలో కాపురం ఉంటున్న ఆటో డ్రైవర్ ఉదయ్ కుమార్ అదే వీధిలో ఉంటున్న సి పల్లవి 23ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆటో నడుపుతూ వచ్చే ఆదాయంతో పూటుగా మద్యం తాగి రోజు ఇంటికి వస్తున్నాడంతో భార్య భర్తను మందలించింది. తాను టైలర్ పని చేసి పిల్లల్ని పోషిస్తున్నానని చెప్పడంతో ఆగ్రహించిన భర్త ఉదయ్ కుమార్ తన భార్య పల్లవిని టైలరింగ్ కత్తెరతో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధ్యతరాలని కుటుంబీకులు హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. దీంతో పల్లవికి ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవం

# శ్రీవిరాట్ విశ్వకర్మ

**- శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా**

**మదనపల్లె క్రైమ్-సూర్య వాస్తవం:** వేయికళలకు అధిపతి శ్రీవిరాట్ విశ్వకర్మ అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా కీర్తించారు.మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను పట్టణంలోని స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జహా హాజరుకాగా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ పురాణాలు దేవతలకు విశ్వకర్మ స్వర్గలోకం నిర్మించినట్లు చెబుతాయన్నారు. సమాజంలో విశ్వబ్రాహ్మణులది సముచిత స్థానమని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోడీ,సీఎం చంద్రబాబు నాయుడులు విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని,ఇందులో భాగంగా వారి వృత్తిని ప్రోత్సహించేందుకు విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా మదనపల్లి నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణుల శ్రేయస్సు కోసం తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.అనంతరం విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు మాట్లాడుతూ



విశ్వబ్రాహ్మణులకు పండుగ రోజని,ఆరాధ్య దైవం విశ్వకర్మ జయంతిని అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.తమ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు నారాయణ ఆచారి,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, సుమంత్ కళ్యాణ్,యుగంధర్ ఆచారి,చిన్నా,విశ్వ మరియు విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి తారురోడ్లు ఏర్పాటు చేస్తాం

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి-సూర్య వాస్తవం:**

మండలంలో తాగునీరు సమస్య పరిష్కారం కోసం 15 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తొందర్లో ప్రతి గ్రామానికి తాగునీరు అందించి తారు రోడ్లు ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బి.ఎర్రగుడి, కోనంపేట, కాలాడివాండ్లపల్లె, అప్పకొండయ్యగారిపల్లె గ్రామాల్లో పర్యటించారు. మంత్రి అయిన మొదటిసారిగా మండలంలో సమస్యలపై ఆరా తీయడానికి విచ్చేసిన మంత్రికి అడుగడుగునా మహిళలు పెద్ద ఎత్తున కర్పూర హారతులు పట్టారు. టిడిపి కార్యకర్త మహబూబ్ బాషాను ఆయన పరామర్శించారు. అనంతరం గ్రామాలలో పర్యటించి మంచినీటి పథకం బోర్లను ఆయన పరిశీలించి గ్రామాలలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు.తాగునీరు సమస్య తక్షణమే పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలని తాసిల్దార్ లక్ష్మీప్రసన్నకు తెలిపారు. అధికారులు ప్రతిరోజు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలపై



ఆరా తీసి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ, ఇతర అధికారులకు ఆదేశించారు.మండలంలో 10 గ్రామాలలో తాగునీరు సమస్య తీవ్రంగా ఉందని ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.వెలిగల్లు ప్రాజెక్టు కుడి కాలువ నీరు లక్కిరెడ్డిపల్లికి వదలాలని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రాజెక్టులో నీటిమట్టాన్ని పరిశీలించి చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ యనమల మదనమోహన్,ఏఐసి మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు ఓబులేసు, పి.డి.ఎస్.యు నాయకుడు అంకన్న, భాస్కర్ రెడ్డి, బాబుల్ రెడ్డి,కాంట్రాక్ట్ వెంకటరామరాజు,మాజీ జడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, వెంకటేశ్వర్లు నవీన్ కుమార్ రెడ్డి, కొనసాని రాజారెడ్డి, వెంకటరామిరెడ్డి, రామచంద్ర, ఎస్సై రవీంద్రబాబు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం..!

**- ఏలూరు ఎంపీ మహేష్ యాదవ్**

**దువ్వూరు-సూర్య వాస్తవం:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిస్తామని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ యాదవ్ మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ లు కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ చెట్లు లేకపోవడం వల్ల వర్షాలు తక్కువగా కురుస్తున్నాయని ,గాలిలో కూడా కాలుష్యం కలుస్తుందని తెలిపారు. ఎక్కువ చెట్లు ఉండటం వలన మంచి గాలి వస్తుందని అలాగే వానలు కూడా కురుస్తాయని వారు సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి కన్వీనర్ పాపినేని రాంబాబు, మైదుకూరు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి టిడిపి నాయకులు మారుగాని సురేష్ యాదవ్ అందె శ్రీనివాసులు ప్రతాప్ నాయుడు అందే రమణ, శెట్టి నాగరాజు,నల్లదిమ్మురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి,యన్. రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )